
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



రంగారెడ్డి
20
బుధవారం 30 ఆగస్టు 2017

పల్లెల్లో పదవుల సందడి మొదలైంది.. ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ రైతు సమన్వయ సమితుల(ఆర్‌ఎస్‌ఎస్)ను ఏర్పాటు చేయడానికి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం, పంటల సాగు మొదలుకుని ధరల నిర్ణయం వరకు అన్నదాతలను సంఘటితం చేసేందుకు సర్కార్ ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. దీనికోసం ఉమ్మడిజిల్లాలో 9,660 మందికి నామినేటెడ్ పోస్టులు లభించనున్నాయి. వీరిని నామినేషన్ పద్ధతిలో ఎంపిక చేస్తారు. ఉమ్మడి జిల్లాలో ఎంపిక బాధ్యతను మంత్రి మహేందర్‌రెడ్డికి అప్పగించారు. పదవుల్లో మూడో వంతు మహిళా రైతులకు కేటాయించడం విశేషం. దీనిపై అధికారపక్షం ఆనందం వ్యక్తం చేయగా.. ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి.

20 లో



పల్లె పదవులు

- రైతు సమన్వయ సమితుల ఏర్పాటు
- గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పోస్టులు
- 9660 మంది సభ్యుల ఎంపిక
- మూడోవంతు మహిళలకు కేటాయింపు
- అధికారపక్షం ఆనందం
- భగ్గుమంటున్న ప్రతిపక్షం



అనుసంధానం..

అంతంతే..

7 లో

అంగన్‌వాడీ చిన్నారులకు అందని పూర్వ ప్రాథమిక విద్య?

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు : 1600

ఇప్పటివరకు బడుల్లో అనుసంధానమైన కేంద్రాలు : 177 ● నోచుకోనివి : 988

గుట్టుచప్పుడు కాకుండా బాల్యవివాహాలు

- 'కల్యాణలక్ష్మి' విచారణలో వెలుగులోకి..
- కేశంపేట మండలంలో 15మంది మైనర్లకు పెళ్లిళ్లు అయినట్లు గుర్తింపు

మెయిన్ లో

ఎయిర్‌పోర్ట్‌లో పీవీ సింధూకు

ఘనస్వాగతం

- భారీగా తరలివచ్చిన క్రీడాభిమానులు
- నినాదాలతో మార్మోగిన పరిసరాలు

20 లో





నర్సరీల్లో కూరగాయల నారు..

ఇప్పటివరకు నర్సరీల్లో వివిధ రకాల పూల మొక్కలు, ఇళ్లలో అలంకరణకు ఉంచే చెట్లు మాత్రమే పెంచేవారు. కానీ చేవెళ్ల మండలంలో కూరగాయల నారును కూడా పెంచడం విశేషం. ఇక్కడి రైతులు కూరగాయల పంటలను ఎక్కువగా పండిస్తూ నగరానికి తరలిస్తూ ఉంటారు. కూరగాయల నారుపోసి విత్తే సమయానికి వర్షాలు పడకుంటే ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నర్సరీల్లో మిరుప, టమాట, క్యాబేజీ, కాలీఫ్లవర్, వంకాయ తదితర కూరగాయల నారు అందుబాటులో ఉంచడంతో వాటిని ఆర్డర్లపై కొనుగోలు చేసి అనుకూల వాతావరణంలో విత్తుతున్నారు.

11 లో

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

మహిళలకు వ్యాపారాల్లో ప్రోత్సాహం

● గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా పలు యూనిట్లు

● స్వయం సహాయక గ్రూపు సభ్యులకు అవగాహన

● డీఆర్డీవో డీపీఎం శీలం ప్రభాకర్, మేడ్చల్ జిల్లా



కీసర రూరల్ : మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. వృత్తి విద్యా కోర్సులు చేయని మహిళలకు సైతం పలు వ్యాపారాల్లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏడో తరగతికి పైగా చదువుకున్న వారికి ఆర్థికంగా చేయూతనందించేందుకు డీఆర్డీఏ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా.. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల ద్వారా పలు వ్యాపారాలు చేసేందుకు వీలుగా శిక్షణను అందిస్తున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళల కోసం చేపడుతున్న పలు కార్యక్రమాలపై జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శీలం ప్రభాకర్ 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మహిళల్లో ఆర్థిక చైతన్యం తెచ్చేందుకు కృషి చేస్తుంది. ఇందులో భాగంగా జిల్లాకలెక్టర్ ఎం.వి.రెడ్డి, డీఆర్డీవో కౌటిల్య ఆదేశాలతో జిల్లాలో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు పలు వ్యాపారులపై అవగాహన కల్పిస్తున్నాం. మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు గానూ 2990 జీవనోపాధులను గుర్తించాం. 2017-18 సంవత్సరానికి గానూ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నాం. జిల్లాలో మొత్తం దాదాపు 2,433 ఎస్‌హెచ్‌జీలు ఉన్నాయి. వీటిలో 4,308మంది సభ్యులు ఉన్నారు. రూ.3.87 కోట్లు వరకు జీవోనోపాధులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వ్యాపార, వాణిజ్య రంగాల్లో మహిళలను అభివృద్ధి పరిచేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. ప్రతి సంఘానికి వారివారి అభిరుచుల మేరకు వ్యాపారం చేసేందుకు ఆర్థిక రుణాలు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఎలాంటి వ్యాపారం చేస్తారన్న దానిపై వివరాలు సేకరిస్తున్నాం. కిరాణ దుకాణాలు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, తెలంగాణ వంటకాలు, జూట్ బ్యాగుల తయారీ, డిస్పోజబుల్ ప్లేట్స్ తయారీ తదితర కుటీర పరిశ్రమలు నెలకొల్పేందుకు రుణాలు మంజూరు చేస్తున్నాం. ఎస్‌హెచ్‌జీల ఆధ్వర్యంలో స్థాపిస్తున్న కొత్త యూనిట్ల మంజూరు చేయడంతో పాటు వారికి ఆయా వ్యాపారాల్లో అనుభవం ఉన్నవారి చేత తగిన శిక్షణను ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈసంఘాల ద్వారా ఉత్పత్తయ్యే ప్రతి వస్తువును కూడా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన పలు వస్తువులను తయారు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. అన్ని కార్యాలయాల అధికారులకు లేఖలు రాయనున్నాం. జిల్లాలో ఇప్పటివరకు అధికంగా ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాలవ్యాపారం, కుట్టుమిషన్లు, కిరాణా షాపులకే పరిమిత మయ్యారు. కొత్త యూనిట్ల మంజూరు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో, జిల్లాలోని స్వయం సంఘాల సభ్యులకు వ్యాపారాలపై అవగాహన కల్పించి, జీవనోపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

రైతులకు మేలు చేకూర్చే సహజ వ్యవసాయం

● పర్యావరణ పరిరక్షణ, నాణ్యమైన దిగుబడులు

● రైతులు దృష్టి సారించాలంటున్న నిపుణులు



సహజ వ్యవసాయంతో సాగు చేసిన క్యారెట్ పంట

చేవెళ్ల రూరల్ : రోజు రోజుకు వ్యవసాయంలో కలుగుతున్న పలు నష్టాలను దృష్టిలో ఉంచుకుని రైతులు సహజ వ్యవసాయం వైపు దృష్టి మరల్చాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు, నాణ్యమైన దిగుబడులను సాధించేందుకు ఇది తప్పనిసరని చెబుతున్నారు. 1935 సంవత్సరంలోనే జపాన్‌కి చెందిన మొకిచి బకాడ రసాయనాలు వాడే సాగుపద్ధతికి ప్రత్యామ్నాయంగా సహజ వ్యవసాయాన్ని ప్రతిపాదించారు. సురక్షితమైన ఆహారాన్ని పండించడమే సహజ వ్యవసాయ లక్షణం అయితే సహజ వ్యవసాయం సాగుపై రంగారెడ్డి జిల్లా చేవెళ్ల డివిజన్ ఆత్మ బీటీఎం ఆర్. లక్ష్మణ్‌రావు రైతులకు పలు సూచనలు చేశారు.

బీజామృతంతో విత్తనశుద్ధి..

కావలసిన పదార్థాలు: నీరు- 20 లీటర్లు, దేశీయ ఆవుపేడ- 10 కిలోలు, దేశీయ ఆవు మూత్రం-5 లీటర్లు, గుప్పెడు పొలంపై పొరలోని మట్టి సున్నం 50 గ్రాములు, ఈ పదార్థాలతో తయారు చేసే మిశ్రమాన్ని బీజామృతం అంటారు. బీజామృతంలో విత్తనాలను, నారును నాటడానికి ఉపయోగించే మొక్క భాగాలను ముంచి తీసి నాటుకోవచ్చు. పంట మొదటి దశలో భూమిలో నివసించే శిలీంధ్రాల నుంచి మొక్కలను బీజామృతం రక్షిస్తుంది.

పంటలపై జీవామృతం చల్లటం...

కావాల్సిన పదార్థాలు నీరు-200 లీటర్లు, దేశీ ఆవుపేడ -10 కిలోలు, దేశీయ ఆవు మూత్రం - 10 లీటర్లు. బెల్లం - 2 కిలోలు, పప్పుల పొడి-2 కిలోలు, పొలం నుంచి లేదా అడవి నుంచి తీసుకున్న చేతి నిండా మట్టి ఈ పదార్థాలతో తయారు చేసిన మిశ్రమం ఒక ఎకరంలో పంటపై పిచికారి చేయడానికి సరిపోతుంది. జీవామృతం పంటపై 15 రోజులకొకసారి పిచికారీ చేయాలి. జీవామృతం ఎలాంటి పోషక పదార్థం కాదు, భూమిలోని సూక్షజీవులను వృద్ధి చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది.

ఆవుపేడ, ఆవుమూత్రం, వేపాకులు, వేప విత్తనాలు, వెల్లుల్లి, పచ్చి మిరపకాయల పేస్ట్ వీటిని ఉపయోగించి రైతులు తామే శిలీంధ్ర నాశినులను, కీటక నాశినులను స్వయంగా తయారు చేసుకోవచ్చు. పురుగులు, తెగుళ్ల ఆశించక ముందుగాని, ఆశించిన తర్వాత గాని పిచికారీ చేసుకోవచ్చు.

సహజ వ్యవసాయంలో ముఖ్యాంశాలు..

● సహజ వ్యవసాయంతో కలుపు మందులు వాడరు.

● సహజ వ్యవసాయంలో భూమిని దున్నరు. యంత్రాలకు బదులుగా వాన పాములు, సూక్షజీవులు, చిన్నజీవులను వాడతారు.

● సాధారణంగా పంటలకిచ్చే నత్రజని, భాస్వరం, పొటాషియం, కాల్షియం వంటి రసాయన పోషకాల బదులు సహజ వనరులను పంటకు అందిస్తారు. చేపల ఎమినోయాసిడ్స్ నత్రజని, కోడి గుడ్డు పెంకులు కాల్షియాన్ని, పశువుల ఎముకలు భాస్వరాన్ని అందిస్తాయి. ఈ సహజ వనరులు చౌకే కాక సమర్థవంతంగా పనిచేస్తాయి.

● సహజ వ్యవసాయంలో వాతావరణ కాలుష్యం ఉండదు.

● సహజ వ్యవసాయంలో ముఖ్యమైన విషయం రైతులే తమకు కావాల్సిన వనరులను తయారు చేసుకుంటారు. ఎరువులు, భూమిలో సూక్ష్మజీవులను వృద్ధిపరిచే పదార్థాలు, కీటకనాశినులు, శిలీంధ్ర నాశినులను సహజ వనరులను ఉపయోగించుకుని తమంతట తామే తయారు చేసుకుంటారు.



రైతులకు అవగాహన కల్పించాలి

గ్రామాల్లో రైతులకు సహజ వ్యవసాయంపై అధికారులు అవగాహన కల్పించాలి. రసాయనిక ఎరువులు అధికంగా వేయడంతో రైతులకు ఆర్థిక భారం పెరుగుతుంది. ఇదివరకు సహజ వ్యవసాయం చేసినప్పటికీ రైతులు రసాయనిక ఎరువులు ఉపయోగించడంతో సహజ వ్యవసాయానికి విరామం పలికారు.

-గజేందర్‌గౌడ్, భారతీయ కిసాన్ సంఘ్ మార్కెటింగ్ విభాగం అధ్యక్షుడు



రైతులకు ఎంతో మేలు

సహజ వ్యవసాయం ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు నాణ్యతతో కూడిన దిగుబడులను ఉత్పత్తి చేయవచ్చు. రైతులు సహజ ఎరువులకు ప్రాధాన్యతనివ్వాలి. ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయి.

-లక్ష్మణ్‌రావు, చేవెళ్ల డివిజన్ ఆత్మ బీటీఎం

భక్తుల ఇలవేల్పు బాలాత్రిపురసుందరీదేవీ

భక్తి



యాచారం : రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో బాలాత్రిపురసుందరీదేవీ భక్తుల పాలిట ఇలవేల్పుగా ఉన్నారు. గ్రామంలో నిత్యం భక్తుల పూజలందుకుంటున్నారు. ఇక్కడ అమ్మవారికి మహిళలు ఉదయం వేళ ప్రత్యేక పూజలు చేస్తుంటారు. శ్రావణమాసంలో అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయాన్ని మాజీ సర్పంచ్ లచ్చి రెడ్డి గ్రామస్థుల సహకారంతో నిర్మించారు. ఆలయానికి సెంటు భూమి లేకున్నా అమ్మవారికి భక్తుల విరాళాలతో పూజలు చేస్తున్నారు. అమ్మ వారి ఆలయం పక్కనే వినాయకుడు, శివుడు వెలియడంతో నిత్యం ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంటుంది. వచ్చే కార్తీకమాసంలో 40 రోజుల పాటు ఆలయంలో రాత్రి 8 గంటల నుంచి 12 గంటల దాక భజనలు చేస్తారు. అమ్మవారికి పూజలు చేస్తే తమ కోరికలు తీరుతాయని గ్రామస్థులు చెప్పారు. తాతల కాలం నుంచి అమ్మవారిని సేవిస్తున్నారు. అమ్మవారి ఆలయాన్ని దేవాదాయ శాఖ దత్తత తీసుకొని ఆలయాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సీపీఎస్ రద్దుకు 1న సామూహిక సెలవు

● జనార్దన్‌రెడ్డి, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

ఉద్యోగపర్వం



షాద్‌నగర్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలుపరుస్తున్న కంట్రిబ్యూషన్ పింఛన్ స్కీం (సీపీఎస్)ను రద్దుచేసి పాత పద్ధతిలోనే పింఛన్ ఇవ్వాలని సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాం. 2004 సెప్టెంబర్ నుంచి నియమించబడిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ భద్రతను ఇవ్వడం లేదు. మధ్యలో చనిపోతే ఎలాంటి ఆర్థిక సహాయం చేయడం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం 12 లక్షల రూపాయలను మరణ పరిహారంగా ఇస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం కూడా మరణ పరిహారం ఇవ్వడమే కాకుండా పాత పద్ధతితోనే పింఛన్ విధానాన్ని కొనసాగించాలి. ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా చేపడుతున్న సామూహిక సెలవులు, నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు కూడా పాల్గొని మద్దతు ఇవ్వాలి.

విద్యుద్ఘాతంతో ఇద్దరి మృతి

షాబాద్ : విద్యుత్ షాక్ తగిలి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని దామర్లపల్లి గ్రామానికి చెందిన కమ్మరి ఫాల్గుణచారి(40) కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ నెల 20వ తేదీన సాయంత్రం దామర్లపల్లి గ్రామ పంచాయతీ బోరు పనిచేయకపోవాడంతో ట్రాన్స్‌ఫార్మర్ యొక్క జంఫర్ ఆపి కనెక్షన్ ఇవ్వడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి పడిపోవడంతో మేరుగైన వైద్యం కోసం నగరంలోని ఉస్మానియ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినాడు. మృతుని భార్య శశికళ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

షాద్‌నగర్‌లో...

షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్ శ్రీనివాస కాలనీకి చెందిన విమలమ్మ(33) అనే మహిళ మంగళవారం సాయంత్రం విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. నల్లాకు మోటారు జెట్ పంపు పెడుతుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది.

అక్రమంగా గంజాయి సరఫరా చేస్తున్న

ఇద్దరు వ్యక్తుల అరెస్టు.. రిమాండ్

150 గ్రాముల గంజాయి విత్తనాల స్వాధీనం

చేవెళ్ల రూరల్: అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఎక్సైజ్ సీఐ రాకేష్ తెలిపారు. మంగళవారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. వికారాబాద్ జిల్లా, ధారూర్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కంది నర్సింహులు, చేవెళ్ల గ్రామానికి చెందిన కొజ్జెంకి కృష్ణ వద్ద 100 గ్రాముల గంజాయి, 50 గ్రాముల గంజాయి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కొంత కాలంగా ఇద్దరు వ్యక్తులు చేవెళ్లలో గంజాయి సరఫరా చేస్తున్నట్లు సమాచారం రావడంతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చేవెళ్లలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

కొత్తూర్: కొత్తూర్ రైల్వేస్టేషన్ సమీపంలో మంగళవారం రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సర్దార్ తెలిపారు. దాదాపు 35సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నాడని పేర్కొన్నారు. ఆచూకి తెలిసిన వారు 9440933157 సెల్‌నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు. తిమ్మాపూర్ స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని శవపరీక్ష నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించినట్లు సర్దార్ తెలిపారు.

బస్సు కింద పడి వృద్ధుడి మృతి

కేశంపేట: మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో ఓ వృద్ధుడు కదులుతున్న బస్సు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందాడు. గ్రామానికి చెందిన రామాపురం సాయిలు(77) ఉదయం 8 గంటల ప్రాంతంలో తొమ్మిదిరేకుల నుంచి షాద్‌నగర్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సును కుడివైపు నుంచి ఎక్కడానికి ప్రయత్నించాడు. అక్కడ డోర్ లేకపోవడంతో పైన ఉన్న సీకును పట్టుకునే ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో చేయి జారి పడిపోయాడు. అతనిపై నుంచి బస్సు వెనుక టైర్లు వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కేశంపేట ఎస్ఐ బాల్‌రాజ్ ఘటనా స్థలానికి చేరుకొని ఆర్టీసీ బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

స్వదేశానికి చేరుకున్న వలస కార్మికులు

- ఓమన్ దేశం నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన ఇద్దరు కార్మికులు
- కంపెనీ మోసం చేయడంతో అష్టకష్టాలు

శంషాబాద్ : పొట్టకూటి కోసం గల్ఫ్ దేశం వెళ్లి.. అక్కడి కంపెనీ మోసం చేయడంతో అష్టకష్టాల పాలైన కార్మికుల్లో ఇద్దరు స్వదేశానికి తిరిగివచ్చారు. సీ.వెంకటేశ్వర్లు (జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామం), ఎస్.చిన్నయ్య (నిజామాబాద్ జిల్లా మెట్రాజుపల్లి) మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న వారికి గల్ఫ్ అసోసియేషన్ నాయకుడు దేవేందర్ రెడ్డి స్వాగతం పలికాడు. ఈమేరకు వారు ఎయిర్‌పోర్టులో ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఓమన్ దేశంలోని సోహార్ నగరంలో పెట్రోస్ గల్ఫ్ అనే కంపెనీ యాజమాన్యం మోసానికి 900 మంది భారతీయ కార్మికులు బలయ్యారని తెలిపారు. ఆ కంపెనీ నాలుగు నెలలుగా మూతపడిందన్నారు. అప్పటి నుంచి జీతాలు రాక తిండిలేక అలమటిస్తున్నారన్నారు. వీరిలో తెలుగురాష్ట్రాలకు చెందిన 200 మంది కార్మికులు ఉన్నారన్నారు. వీరంతా ఎనిమిది, పది సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. వీరిలో ఒక్కో కార్మికుడికి జీతం, గ్రాట్యుటీ కలిపి మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు రావాల్సి ఉందన్నారు. కార్మికులు తమకు రావాల్సిన బకాయిలను రాబట్టుకోవడానికి లేబర్ కోర్టులో కేసుపై పోరాడటానికి మస్కట్ లోని ఇండియన్ ఎంబసీ పేరిట పవర్ ఆఫ్ అటార్నీ అధికారం ఇచ్చినట్టు తెలిపారు. మస్కట్‌లోని ఇండియన్ ఎంబసీ వీరందరికీ ఉచిత విమాన టికెట్లు సమకూర్చిందని తెలిపారు. దీంతో కార్మికుల్లో కొందరం స్వదేశానికి రాగలిగామని సంతోషం వ్యక్తం చేశారు. గల్ఫ్ దేశంలో మోసపోయి స్వదేశానికి వచ్చిన బాధిత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనిచ్చి ఆదుకోవాలని గల్ఫ్ అసోసియేషన్ నాయకుడు దేవేందర్‌రెడ్డి కోరారు.


పశువుల వివరాలు తెలుసుకుంటున్న రవికుమార్

పశువులను కబేళాలకు తరలిస్తే చర్యలు: ఎస్‌ఐ

షాబాద్ : పశువులను కబేళాలకు తరలిస్తే చర్యలు తప్పవని షాబాద్ ఎస్‌ఐ రవికుమార్ అన్నారు. మంగళవారం షాబాద్ మండలంలోని సర్దార్‌నగర్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. సర్దార్‌నగర్ సంత నుంచి పశువులను తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేశారు.

అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ

● సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి
● ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

చేవెళ్ల రూరల్ : రానున్న రోజుల్లో వార్డు మెంబర్ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు బీజేపీ పోటీ చేస్తుందని ఎమ్మెల్సీ రాంచందర్‌రావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అల్లావాడ గ్రామంలో బీజేపీ జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేసి పార్టీ జెండా ఎగురవేస్తామని చెప్పారు. దేశంలో అవినీతి రహిత పాలన అందించాలన్న లక్ష్యంతో బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. స్వచ్ఛ భారత్ పేరుతో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలను అందిస్తుందన్నారు. రాష్ట్రంలో సెప్టెంబర్ 17న జాతీయ జెండాను ఎంఐఎం పార్టీకి భయపడి ఎగుర వేసేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం వెనుకంజ వేస్తుందని ఆరోపించారు. సెప్టెంబర్ 17న టీఆర్‌ఎస్ ప్రభుత్వం జాతీయ జెండాను అధికారికంగా ఎగురవేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీతో రాష్ట్రానికి మంచి లాభాలు వస్తాయని చెప్పారు. మూడు సంవత్సరాల్లో టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ప్రత్యేకంగా ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూం పేరుతో ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకోసం 106 పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు. అల్లావాడ గ్రామాభివృద్ధికి రూ.5 లక్షలు ఎమ్మెల్సీ కోటా ద్వారా అందివ్వనున్నట్లు ప్రకటించారు. రాబోయే రోజుల్లో బీజేపీదే అధికారం అని పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. జిల్లాలో ప్రజలకు ఒక్క డబుల్ బెడ్‌రూం అయినా కట్టించిందా? అని ప్రశ్నించారు. రైతుల కోసం కేంద్రం అమలు చేసిన ఫసల్ బీమా పథకాన్ని రైతులకు ప్రభుత్వం, అధికారులు అందించకపోవడం దురదృష్టకరమని చెప్పారు. కేంద్రంలో ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శేరి నర్సింగ్‌రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు అంజనేయులుగౌడ్, నియోజకవర్గం అధ్యక్షుడు జంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, సీనియర్ నాయకులు విఠల్‌రెడ్డి, ప్రకాశ్, అంజనేయులుగౌడ్, కుంచం శ్రీనివాస్‌గుప్త, చిన్న శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి ఆయా గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంచందర్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ గీతా వనజాక్షి

'బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి'

మొయినాబాద్: బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దమంగళారం సర్పంచ్ గీతా వనజాక్షి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దమంగళారం గ్రామంలో బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నతనంలో వివాహాలు చేయడం మూలంగా ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. పిల్లల చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, చిన్నతనంలో పెళ్లిళ్లు చేయకూడదని అన్నారు. గ్రామస్థాయిలోని వివిధ శాఖల అధికారులతో బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలన కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాదయ్య, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, వీఆర్వో వీరకుమార్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు భీమ్‌లాల్, ఏఎన్ఎం శోభ తదితరులు ఉన్నారు.

'అస్తిత్వాన్ని కోల్పోతున్న భాషలు'

చేవెళ్ల రూరల్ : ప్రపంచంలో 3 వేల భాషలు అస్తిత్వాన్ని కోల్పోయి అదృశ్యమయ్యే ప్రమాదంలో ఉన్నాయని ఉస్మానియా విశ్వ విద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు ప్రొఫెసర్ వెలుదండి నిత్యానందరావు, చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లలితావాణి అన్నారు. మంగళవారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సాహితీ సమావేశంలో వారు మాట్లాడుతూ... గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాషా ఉద్యమానికి గుర్తుగా ప్రతి సంవత్సరం తెలుగు భాషా దినోత్సవంగా పేర్కొన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో భారతీయ భాషలు, సంస్కృతి సంప్రదాయాలపై పాశ్చాత్య ప్రభావం బాగా పడి, మాతృభాషలు వ్యవహారికంలో లేకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాషా శాస్త్రవేత్త అన్నారు. విద్యార్థులు మాతృభాషపై మమకారం కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలయిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకురాలు సునీత, అధ్యాపకులు వెంకటరమణ, కృష్ణమూర్తి, గోపాల్, రతన్, జానారెడ్డి, జ్యోతిర్మయి తదితరులు ఉన్నారు.

'తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరి'

షాబాద్ : పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని, ఇది వారి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని నాగర్‌కుంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగర్‌కుంట పాఠశాలలోని విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రుబెల్లా వాక్సిన్‌ను 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తప్పకుండా వేయించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పల్లె ఆనంద్‌కుమార్ యాదవ్, అంజయ్య, యాదయ్య, వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాక

చేవెళ్ల రూరల్ : నేడు చేవెళ్లకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ రానున్నట్లు చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ దేశాల విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేడు చేవెళ్ల మార్కెట్ కమిటీ గిడంగులను పరిశీలించేందుకు రాష్ట్ర గిడంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ వస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వారితో పాటు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డిలు రానున్నట్లు తెలిపారు. చేవెళ్ల మార్కెట్ కమిటీ ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటనున్నట్లు తెలిపారు.

మూడో విడత 'హరితహార' లక్ష్యాన్ని పూర్తి చేయాలి

● ఎంపీడీవో పద్మావతి


మాట్లాడుతున్న పద్మావతి

షాబాద్ : మూడవ విడత హరితహార లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎంపీడీవో పద్మావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలం కాబట్టి గ్రామాల్లో వ్యక్తిగత పరిశుభ్రతను పెంచే విధంగా చూడాలన్నారు. హరితహారంలో పెట్టిన మొక్కలను సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజీజ్, అన్ని శాఖాధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో: హరితహారం కార్యక్రమం లక్ష్యాన్ని చేరుకోవాలని చేవెళ్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున అన్ని గ్రామాల్లో హరిత హారం కార్యక్రమాన్ని చేపట్టాలని చెప్పారు. ఇప్పటి వరకు నాటిన మొక్కలను సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. మండలంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. సమావేశంలో ఎంపీడీవో సుభాషిణి, తహసీల్దార్ నాగయ్య, అధికారులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వర్లు

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా శ్యామ్‌రాజ్

● సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి రాజు

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల మండల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా శ్యామ్‌రాజ్‌ను నియమించినట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి రాజు తెలిపారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు బేగరి రాజు, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. అంబేద్కర్ అందరివాడు కాబట్టి బహుజన రాజ్యాధికారం రావాలంటే అంబేద్కర్ ఆలోచనా విధానంపై ప్రజల్లో చైతన్యం పెంచాలన్నారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్న, ప్రకాశ్, జైపాల్, అశోక్, సోమశేఖర్, రంగయ్య, ప్రతాప్, మరియు వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులున్నారు.

'సీపీఎస్ విధానం రద్దు చేయాలి'

చేవెళ్ల రూరల్ : సీపీఎస్ విధానం రద్దు చేసి పింఛన్ విధానం అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శులు చేవెళ్ల ఎంపీడీవో రత్నమ్మకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

ది లీడర్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం

చేవెళ్ల రూరల్ : మండలంలోని ది లీడర్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో తెలుగు భాష మరియు క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు భాషా అభివృద్ధికి కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి కృషిని, ఆయన తెలుగు భాషకు చేసిన సేవను గూర్చి విద్యార్థులకు వివరించారు. పిల్లలకు చదువుతో పాటు మానసిక శారీరక ఉల్లాసంగా క్రీడలు ఉపయోగపడుతాయి. అంతే కాకుండా హాకీ ఆటగాడుగా పేరు ప్రతిష్ఠలు పొందిన ధ్యాన్‌చంద్‌గారి జీవిత విశేషాలను వివరించారు. పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'రైతు సంక్షేమానికి సర్కారు కృషి'

మొయినాబాద్: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నదని పీఏసీఎస్ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మొయినాబాద్-సురంగల్ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు దీర్ఘకాలిక రుణాలకు సంబంధించిన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రుణాలు పీఏసీఎస్‌ల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. మొయినాబాద్-సురంగల్ సహకార సంఘం ద్వారా రూ.4 కోట్ల రుణాలు అందించేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు రూ.1 కోటి 50 యాభై లక్షలు 33 మంది రైతులకు అందించినట్లు చెపారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే ఇతర రైతులకు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సహకార సంఘం నూతన భవనాన్ని త్వరలోనే నిర్మించనున్నట్లు చెప్పారు. మండల పరిషత్ కార్యాలయ సముదాయంలో భవనం నిర్మించేందుకు స్థలం పరిశీలించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు వెంకట్‌రెడ్డి, జంగయ్య, పోచయ్య, సురేందర్‌గౌడ్, సహకారం సంఘం సిబ్బంది రైతులు ఉన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వినతి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని మండల రెవెన్యూ సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ పాండు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టనున్నట్లు పేర్కొన్నారు. తహసీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు. - (మాడ్గుల)



వక్రతుండ.. గుండెనిండా

- వైభవంగా గణేష్ నవరాత్రోత్సవాలు
- విశేషంగా ఆకర్షిస్తున్న వైవిధ్య గణపతులు
- మండపాల వద్ద అన్నదానాలు



రాంనుంతలలో పూజల్లో ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి



చంద్రాయన్‌పల్లి తండాలో..



మైసిగండిలో..

ఆమనగల్లు: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మండపాల్లో వినాయక ప్రతిమలు వైవిధ్య రూపాల్లో కొలువుదీరి భక్తులకు విశేషంగా ఆకర్షిస్తున్నాయి. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో పల్లెలు, పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉదయం నుంచి రాత్రి వరకు మండపాల వద్ద పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు కొనసాగుతున్నాయి. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, భక్తులు మండపాలలో గణనాథుడ్ని దర్శించుకొని తమ విఘ్నాలు తొలగాలని పూజలు నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వినాయక ఉత్సవాలు, నిమజ్జనాల నేపథ్యంలో సీఐ రవీంద్రప్రసాద్, ఎస్ఐ రామలింగారెడ్డిల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. మేడిగడ్డలో వినాయక మండపాన్ని టీఆర్ఎస్ నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. విఠాయిపల్లిలో కూడా వినాయక పూజల్లో గోలి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. మైసిగండి మైసమ్మ దేవస్థానం వద్ద గల వినాయక మండపం వద్ద మాజీ ఎంపీపీ, ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ సిరోలిపంతు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. తలకొండపల్లి తహసీల్దార్ ఆర్.పి.జ్యోతి, ఆమనగల్లు సీఐ రవీంద్రప్రసాద్, కడ్తాల ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్ శేఖర్‌గౌడ్‌లు మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమనగల్లు వెంకటేశ్వర కాలనీలో మండపం వద్ద సామూహిక కుంకుమార్చన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చంద్రాయన్‌పల్లి తండాలో శ్రీను నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం కరుణశ్రీకేశవులు, జేఏసీ మండల నాయకుడు పాపిశెట్టి రాములు పాల్గొని పూజలు నిర్వహించారు. రాంనుంతలలో జరిగిన వినాయక పూజల్లో, నిమజ్జన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో వినాయక నవరాత్రి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. పలు చోట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు. మండపాల వద్ద భజనలు, హోమాలు, పూజలు నిర్వహిస్తున్నారు.



మేడిగడ్డలో అన్నదానం చేస్తున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్ బూత్ కమిటీల ఎన్నిక

మాడ్గుల : కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి సమక్షంలో సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆరోగ్యరెడ్డి, ఉపాధ్యక్షులుగా ముత్యాలు ఎన్నికయ్యారు. బూత్ నెంబర్. 231 ఆర్కపల్లి అధ్యక్షులుగా బి.మల్లయ్య, ఉపాధ్యక్షులుగా రామచేందర్, 232 అధ్యక్షులుగా కొండల్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా నీలయ్య, 233 అధ్యక్షులుగా శేఖర్, ఉపాధ్యక్షునిగా బిక్షయ్య, 234 అధ్యక్షులుగా శక్రు నాయక్, ఉపాధ్యక్షులుగా బాలు నాయక్‌లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. నాయకులు శేఖర్ గౌడ్, ఓంప్రకాశ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, లక్ష్మయ్య, చిన్నపు రెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.



ఎన్నికైన సభ్యులతో భట్టు కిషన్‌రెడ్డి

బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రాజు



బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా తలకొండపల్లికి చెందిన పెరుమాండ్ల రాజు నియమితులయ్యారు. మండల అధ్యక్షుడు బక్కి కుమార్‌తో కలిసి బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి యాదగిరి మంగళవారం రాజుకు నియామకపత్రం అందజేశారు. గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు సూర్యానాయక్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నీలకంఠ పాండు, రామచంద్రయ్య, శ్రీశైలం, యాదయ్య పాల్గొన్నారు. - (తలకొండపల్లి)

'విధిగా టీకాలు వేయించాలి'

కడ్తాల్ : ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా నివారణకు ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో ప్రజలందరు పాలు పంచుకోవాలని ఆమనగల్లు ఉమ్మడి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాల్‌కోట నర్సింహ్మాగౌడ్ పిలుపు నిచ్చారు. చరికొండ గ్రామంలో మంగళవారం పాఠశాలలో టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య సిబ్బంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఎంపీటీసీ గౌని యాదమ్మ లక్ష్మయ్య ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

తలకొండపల్లి : తలకొండపల్లి మండల సర్వసభ్య సమావేశం బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసాచార్య తెలిపారు. ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగే సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

బాధిత కుటుంబానికి వైశ్య సంఘం చేయూత

- రూ.2.90 లక్షలు ఆర్థిక సహాయం



చెక్కు అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఆమనగల్లు : సిలిండర్ పేలి, షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన పట్టణానికి చెందిన పోలిశెట్టి లక్ష్మయ్య కుటుంబానికి ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ఆర్యవైశ్యులు చేయూతనందించారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ తరఫున రూ.లక్ష నగదును మహాసభ మాజీ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్‌గుప్త, మహాసభ నాయకులు బిల్లకంటి కిరణ్ కుమార్, ఊరే లక్ష్మణ్, చింతల రవిలు అందజేశారు. ఆమనగల్లు ఆర్యవైశ్య సంఘం తరఫున రూ.1.90 లక్షలను జడ్పీటీసీ సభ్యుడు కండె హరిప్రసాద్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బికుమాండ్ల యాదయ్య ఆధ్వర్యంలో నాయకులు అందజేశారు. పట్టణంలోని కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాసవీ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జూలూరి రమేశ్ బాబు, కలిమిచెర్ల రమేశ్‌లు అంతర్జాతీయ వాసవి క్లబ్ తరఫున రూ.80 వేలు అందజేస్తామని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ కండె కళావతి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాపిశెట్టి రాము, ఎమ్.చంద్రశేఖర్, నటరాజ్ యాదయ్య, డాక్టర్ బికుమాండ్ల వాసు, జూలూరి రవీంద్రానంద్, కండె పాండు రంగయ్య, మేడిశెట్టి శ్రీధర్, కొరివి వెంకటయ్య, మంచుకొండ విష్ణువర్ధన్, కండె సత్యనారాయణ, విడియాల రవి, అమరేశ్, కండె లింగయ్య, అర్థం లక్ష్మయ్య, ధనలక్ష్మీ, బిల్లకంటి కిశోర్, అర్థం శ్రీను, ఆనంద్, వీరబొమ్మ రామ్మోహన్, బికుమాండ్ల పాండయ్య, బొజ్జ నర్సింహ, ప్రజ్ఞ శ్రీను, కండె రాముడు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

లయన్స్‌క్లబ్ జిల్లా కో-ఆర్డినేటర్‌గా యాదయ్య



ఆమనగల్లు : లయన్స్‌క్లబ్ జిల్లా కో-ఆర్డినేటర్‌గా ఆమనగల్లు పట్టణానికి చెందిన బికుమాండ్ల యాదయ్య (నటరాజ్) నియమితులయ్యారు. ఈమేరకు లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ సండడి నరేందర్‌రెడ్డి నుంచి యాదయ్యకు మంగళవారం నియామక పత్రం అందింది. యాదయ్య ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా, జోన్‌ఛైర్మన్‌గా, జిల్లా ఛైర్మన్‌గా చార్టర్ మెంబర్‌గా సేవలందించారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలకు గుర్తింపుగా జిల్లా కో-ఆర్డినేటర్‌గా అవకాశం లభించింది. తనను నియమించిన గవర్నర్ నరేందర్‌రెడ్డి, సహకరించిన క్లబ్ సభ్యులకు యాదయ్య కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సేవల విస్తరణకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఆమనగల్లు : పట్టణం లోని జిల్లా పరిషత్ బస్టాండ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం, హాకీ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గిడుగు రామ్మూర్తి తెలుగు భాషకు చేసిన సేవలను, హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు, లక్ష్మయ్య, మూర్తి, ఉమారాణి, సుశీల, జాస్మిన్, స్వప్న, అప్పం రాఘవ, వెంకటయ్య, లయన్స్‌క్లబ్ పీఆర్ఓ ఎమ్.డి.పాషా పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రజారంజక పాలనతోనే టీఆర్ఎస్‌లో చేరిక

ఆమనగల్లు : ప్రజాభీష్టానికనుగుణంగా రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు రూపొందించి ప్రజల భాగస్వామ్యంతో అమలు చేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయాలు, వినూత్న పథకాల అమలు, అన్ని వర్గాలకు చేయూతతో టీఆర్ఎస్ ప్రజలకు మరింత చేరువైందని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ఎస్‌దే అధికారమని ఆయన ఉద్ఘాటించారు. మాడ్గుల మండలం అంతంపేట, అందుగుల గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కసిరెడ్డి నివాసంలో టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో కలిసిన వారికి గులాబీ కండువాలు కప్పి నారాయణ రెడ్డి పార్టీలోకి స్వాగతించారు. కేసీఆర్ ప్రజా రంజక పాలన చూసే విపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా టీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి టీఆర్ఎస్ మరింత బలపడి రాష్ట్రంలో విపక్షాలకు చోటు లేకుండా పోతుందని నారాయణరెడ్డి తెలిపారు. టీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. నాయకులు మల్లయ్య, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, జగ్‌పాల్ రెడ్డి, వెంకటయ్య



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

ఘనంగా సద్గురు జగన్నాథ స్వామి ఆరాధనోత్సవం

తలకొండపల్లి : వెల్జాల్ పరిధిలోని మాదాయిపల్లి గ్రామ సమీపంలో గల బాలీశ్వరీ మాత ఆశ్రమంలో మంగళవారం సద్గురు జగన్నాథ స్వాముల వారి ఐదో ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నిర్వాహకులు, నాయకులు యాదయ్య, చంద్రయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, బ్రహ్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రమాదకరంగా మారిన పైప్‌లైన్ గోతులను తక్షణమే పూడ్చాలని సీపీఎం అనుబంధ కేవీపీఎస్ మండల అధ్యక్షుడు మచ్చ చినజంగయ్య అధికారులను కోరారు. సీపీఎం నాయకులు రిజ్వాన్‌తో కలిసి మంగళవారం ఆంధ్రజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ కాగజ్‌ఘట్‌లో రోడ్డు పక్కన మిషన్‌భగీరథ పైప్‌లైన్ కోసం తీసిన గోతి నెలరోజులు కావస్తున్నా పూడ్చకుండా నిర్లక్ష్యంగా వదిలేసారని అన్నారు.

-మంచాల



పూడ్చకుండా వదిలేసిన పైప్‌లైన్ గోతి

వచ్చే ఏడాది లోపు మినీ స్టేడియం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

- ఇప్పటికే ఐదెకరాలు కేటాయించాం
- జోనల్ స్థాయి క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: వచ్చే ఏడాదిలోపు ఇబ్రహీంపట్నం నల్లకంచెలో మినీ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిసన్‌రెడ్డి చెప్పారు. స్టేడియం కోసం ఐదెకరాలు కేటాయించామని, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్యాపీఠ్ హైస్కూల్‌లో జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. అండర్/14, అండర్/17లలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాలకు సంబంధించి 45 పాఠశాలల నుంచి సుమారు 1800 మంది బాల బాలికలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రో కబడ్డీ వలన ఈ మధ్యకాలంలో కబడ్డీకి మంచి క్రేజ్ వచ్చిందని, ప్రభుత్వం కూడా క్రీడలకు మంచి ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. పాఠశాల స్థాయినుండే బాల బాలికలు క్రీడల్లో పాల్గొనాలని తద్వారా ఏకాగ్రత పెరిగి చదువుల్లో కూడా బాగా రాణిస్తారనే విషయం గుర్తెరుగాలని అన్నారు. క్రీడలకు గురుకుల విద్యాపీఠ్ ప్రాంగణం మంచి వేదికగా ఉందని రాష్ట్ర స్థాయి క్రీడల వరకు వీరిచ్చే సహకారం మరువలేనిదని కొనియాడారు. వచ్చే దీపావళి తర్వాత ఎంకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల బాలికలకు సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. గురుకుల విద్యాపీఠ్ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి తల్లి దండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి, యాచారం జెడ్పీటీసీ కర్నాటి రమేష్‌గౌడ్, నగర పంచాయతీ చైర్మన్ కంభాలపల్లి భరత్‌కుమార్, వైస్ చైర్మెన్ సుల్తాన్, మంచాల సింగిల్‌విండో చైర్మెన్ సికిందర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎండీ ఆబేద్, క్రీడల జోనల్ కార్యదర్శి వెంకట్‌రావు, టీఆర్ఎస్ నాయకులు వై.నిరంజన్‌రెడ్డి, అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

‘రైతులకు అన్యాయం చేయొద్దు’



తహసీల్దారుకు సమస్యలు వివరిస్తున్న నాయకులు

యాచారం: యాచారం మండలం నందివనపర్తి ఓంకారేశ్వరాలయ భూములపై ఆధారపడిన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా ఆందోళనకు దిగుతామని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ చైర్మెన్ ఎం.కోదండరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దెంది రాంరెడ్డి, టీఆర్ఎస్‌రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్‌లు చెప్పారు. మంగళవారం వారు ఓంకారేశ్వర ఆలయ భూములు సాగు చేసుకుంటున్న రైతులతో వారు సమావేశమయ్యారు. రైతుల పేర్లను కాస్తు కాలంలో రాయకుండా దేవాలయ భూమి అని ఎందుకు రాస్తున్నారని వారు తహసీల్దారును ప్రశ్నించారు. తాతముత్తాత్తల కాలం నుంచి ఈ భూమిని సాగు చేసుకొని బతుకుతున్న రైతులకు అన్యాయం చేయడం మంచిది కాదన్నారు. రైతులకు మేలు జరిగేటట్లు చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పద్మనాభరావు ఆందోళనకారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్‌సెల్ చైర్మెన్ కాల్లెమల్లేష్, సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా, నాయకులు బోడకృష్ణ, కె.రంగా రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గజ్జిరామకృష్ణయాదవ్, మేడిపల్లి ఎంపీటీసీ మెతె శ్రీశైలం తదితరులున్నారు.

‘రైతు సమన్వయ కమిటీలను పారదర్శకంగా నియమించాలి’

- టీడీపీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి

మంచాల: రైతుపెట్టుబడి పథకంలో భాగంగా ఏర్పాటు చేయనున్న రైతుసమన్వయ కమిటీలను పారదర్శకంగా నియమించాలని టీడీపీ మండల అధ్యక్షుడు కె.రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యార మహేందర్‌తో కలిసి మంగళవారం మంచాలలో విలేకరులతో మాట్లాడారు. కమిటీల్లో రాజకీయ జోక్యం నివారించాలని కోరారు. ఈ కమిటీల్లో వ్యవసాయమే వృత్తిగా జీవిస్తున్న నిజమైన రైతులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. సభలు నిర్వహించి సమన్వయకర్తలను ఎంపిక చేయాలని నిబంధనల మేరకు అర్హత ఉన్న రైతులందరికీ ఈ కమిటీలో సభ్యత్వం కల్పించాలన్నారు.

‘పరిమితులకు లోబడి వైద్యం చేయండి’



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికత్సలు చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలు శిక్షణ పొంది పరిమితులకు లోబడి వైద్యం చేస్తే ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలోని శాస్త్రా గార్డెన్స్‌లో ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ నిర్వహించిన జిల్లా సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రాథమిక వైద్యం చేస్తూ జీవనం గడుతున్నామని ఎస్‌వోటీ పోలీస్ దాడులు చేయడంతో ప్రజల్లో చులకన బావం వస్తోందని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అంతేగాక ప్రభుత్వ పరంగా శిక్షణ ఇప్పించి గుర్తింపు సర్టిఫికెట్లు ఇప్పించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయమై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఉన్నతాధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే చెప్పారు. అంతేగాక అర్హులైన వారికి వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగావకాశాలు కల్పించాలని వారు కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్తువెంకటరమణారెడ్డి, ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న, జిల్లా అధ్యక్షుడు కృష్ణగౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు జోగు గణేష్, నరేష్‌గౌడ్, అజయ్ తదితరులున్నారు.

పందుల విషయంలో
కఠినంగా వ్యవహరిస్తాం : కమిషనర్

ఇబ్రహీంపట్నం: నగర పంచాయతీ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో పందులు తిరగరాదని ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని నగర పంచాయతీ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. క్లీన్ సిటీగా మార్చేందుకు ఓ వైపు ప్రణాళికలు వేసి చర్యలు తీసుకుంటుండగా పందుల బెడద తీవ్రమైందని అన్నారు. పలుమార్లు పందుల పెంపకందారులకు నోటీసులు ఇచ్చామని, ఊరికి దూరంగా తరలించుకుపోవాలని హెచ్చరికలు చేసినా స్పందన లేదని అన్నారు. నాగ్‌పూర్ నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించైనా పందులను తరలించాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

‘ఉద్యోగ భద్రత కల్పించాలి’

మంచాల: గ్రామ, మండల స్థాయిల్లో పని చేస్తున్న సాక్షరభారతి కోఆర్డినేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సాక్షరభారతి మండల కోఆర్డినేటర్ బాలాజీ ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో వయోజనులకు నేటి నుంచి గ్రామ, మండల సాక్షరభారతి సమన్వయ కర్తలందరం నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలోని వయోజన విద్యా కేంద్రాలను గ్రంథాలయాలుగా మార్చి సాక్షరభారతి కోఆర్డినేటర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గ్రామ కోఆర్డినేటర్లతో కలిసి వైస్ ఎంపీపీ దన్నె బాషయ్య, ఎంపీడీవో నాగమణిలకు వినతి పత్రం అందజేశారు.

విశేష పూజలందుకుంటున్న గణనాథుడు

మంచాల: మంచాల మండల పరిధి వివిధ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కాగా మంగళవారం ఎంపీపీ జయమ్మ ఆరుట్ల బొడ్రాయి చౌరస్తాలోని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆనంగళ్లయాదయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు చిందంరఘుపతి, వినోద్, సంతోష్‌కుమార్, నూకంరాజు, వి.లక్ష్మారెడ్డి, ఆర్ఎంపీ వైద్యులు దశరత, వెదటిరమేష్, చెరుకునర్సింహ, ఇందిర, విజయ,భాస్కర్, అశోక్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

‘ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి’

యాచారం: ప్రతి ఒక్కరు దైవచింతన కల్గి ఉండాలని యాచారం ఎంపీపీ రమావత్‌జ్యోతి అన్నారు. మంగళవారం ఉదయం తక్కళ్లపల్లిలో శ్రీవినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తక్కళ్లపల్లి ఎంపీటీసీ గడల మాధవి, మాజీ సర్పంచ్ లచ్చి రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు మల్లేష్, శ్రీనివాస్‌నాయక్ తదితరులున్నారు.

యాచారం మండలం గున్‌గల్‌లో వినాయక మండపం ముందు భక్తులకు లారీల డ్రైవర్లు అన్నదానం చేశారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని గ్రామసర్పంచ్ అచ్చనమల్లిఖార్జున్ అన్నారు. వినాయక స్వామికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి పుష్కలంగా వర్షాలు కురవాలని ప్రతి ఒక్కరు ప్రార్థించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాష, జంగయ్య ఉన్నారు.



తక్కళ్లపల్లిలో ఎంపీపీ రమావత్‌జ్యోతి..



ఆరుట్లలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ జయమ్మ

‘జానపద జాతరకు తరలిరండి’

మంచాల: రేపు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే జానపద జాతరకు కళాకారులు అధికసంఖ్యలో తరలిరావాలని జానపద జాతర సంఘం జిల్లా అధ్యక్షుడు పంతంగి రంగన్న పిలుపునిచ్చారు. జానపదం, యక్షగానం, డప్పు, డోలు, డోలక్ కళాకారులందరు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

‘వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలి’



వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ఆదిభట్ల: వర్షాకాలంలో విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఉప్పరిగూడ సర్పంచ్ సునితాఅర్జున్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఉప్పరిగూడలో కామినేని ఆసుపత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వానాకాలంలో మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలన్నారు. 155 మందికి ఉచితంగా మందులందజేశారు. కార్యక్రమంలో వైద్యులు ఇక్బాల్, క్యాంప్ కోఆర్డినేటర్ దేవేందర్‌రావు పాల్గొన్నారు.

తట్టు, రూబెల్ల వ్యాక్సిన్ పంపిణీ

ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ పాఠశాలలో బాలబాలికలకు తట్టు, రూబెల్ల వ్యాక్సిన్‌ను మండల వైద్యాధికారులు మంగళవారం అందించారు. 163 మంది విద్యార్థులకు వ్యాక్సిన్‌ను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సునితారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగారెడ్డి, వైద్య సిబ్బంది శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు

- 1800 కోట్ల రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి
- చదువులకు దూరమవుతున్న విద్యార్థులు
- విద్యారంగ సమస్యలపై ఆందోళనకు సిద్ధమవుతున్నాం
- ఏబీవీపీ జాతీయ కార్యదర్శి కడియం రాజు



మాట్లాడుతున్న రాజు

యాచారం: ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని, ఏబీవీపీ జాతీయ కార్యదర్శి కడియం రాజు ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. మంగళవారం యాచారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో వేలాది మంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆందోళన చెందారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యం వారు బోదకులకు అప్పులు చేసి వేతనాలు ఇస్తూ విద్యార్థులకు న్యాయం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 1800 కోట్ల రూపాయల విడుదల చేయాల్సి ఉందన్నారు. ఇదే విషయమై నేరుగా సీఎంను కోరినా స్పందన లేదని ముఖ్యమంత్రి తీరుపై ధ్వజమెత్తారు. కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని గొప్పలు చెప్పడమే గాని ఆచరణలో అమలు కావడం లేదన్నారు. గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం వాటిలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఆరుబయటకెళ్లి నరకం అనుభవిస్తున్నారని ఆవేదన చెందారు. డిగ్రీలో చేరడానికి ఆన్‌లైన్‌లో నాల్గవ దశ దరఖాస్తు చేసుకున్నా ఇంత దాక విద్యార్థులను కళాశాలల్లో చేర్చుకోలేకపోతున్నారని తద్వారా ఎంతో మంది చదువులకు దూరమవుతున్నారన్నారు. ఈపాస్ కారణంగా విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపై తాము ఉద్యమం చేయబోతున్నామన్నారు. రాష్ట్ర కమిటిలో దీనిపై తమసంఘం ప్రధానంగా చర్చ జరపనుందని తెలిపారు. విద్యారంగ సమస్యలు తీర్చాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కొప్పుబాష ఉన్నారు.

ఖాళీగా ఉన్న పోస్టులను

తక్షణమే భర్తీ చేయాలి

- జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారనే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి
- రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చెర్మన్ కళ్యాణ్



మాట్లాడుతున్న కళ్యాణ్

యాచారం: వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మెన్, బీజేవైఎం జాతీయ ఉపాధ్యక్షులు కళ్యాణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం ఆయన యాచారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడంతో చాలా పాఠశాలలు మూతపడ్డాయన్నారు. తద్వారా ఎంతో మంది పేదలు డబ్బులు పెట్టి ప్రైవేటు బడులలో చదవలేకపోతున్నారన్నారు. జూనియర్ లెక్చరర్, ప్రిన్సిపాల్ పోస్టులు, గురుకుల విద్యాలయాలలో ఉపాధ్యాయ పోస్టులు, జూనియర్ అసిస్టెంట్లు, డిప్యూటీ తహసీల్దారుపోస్టులు, గ్రూప్1, గ్రూప్2 పోస్టులతో పాటు నాల్గో తరగతి పోస్టులు చాలా వరకు ఖాళీగా ఉన్నాయన్నారు. వాటిని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్ ద్వారా కాకుండా కేవలం జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారానే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగం రాదని మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న యువకుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ ఘటనపై ఆందోళనకు దిగుతామన్నారు. మాయమాటలతో రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో మాత్రం ఆయనకు ఆయనే సాటని కళ్యాణ్ ముఖ్యమంత్రిపై విరుచుకుపడ్డారు. నిరుద్యోగులకు మొండిచెయి చూపిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేకపోయిందని గుర్తు చేశారు. కేవలం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వెయ్యి ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. క్యాంపస్‌లో విద్యార్థుల సమస్యలు ఎదుర్కుంటున్న సమస్యలను తీర్చకుండా కాలయాపన తగదన్నారు.

'అనుసంధానం' అంతంతమాత్రమే..



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలన్నిటినీ ప్రాథమిక పాఠశాలలోకి తరలించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. అంగన్‌వాడీల్లో చేరిన పిల్లలు అక్కడ నుంచి ప్రైవేట్ పాఠశాలలకు తరలి వెళ్లకుండా సర్కారు బడుల్లోనే చదువు కొనసాగించాలని భావించింది. చిన్నారులకు ఆటాపాటలతో ఆంగ్ల అక్షరాలు నేర్చుకునేలా అంగన్‌వాడీలకు శిక్షణనిచ్చారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే బడుల్లో పూర్వప్రాథమిక విద్యను అందించాలని జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. కానీ.. ఆశించిన స్థాయిలో ముందుకు సాగటం లేవు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలన్నిటిని ప్రాథమిక పాఠశాలల్లోకి తరలించే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకు 177 అంగన్‌వాడీ కేంద్రాలను మాత్రమే ప్రాథమిక పాఠశాలల్లోకి తరలించి చేతులు దులుపుకున్నారు. జిల్లాలో మొత్తం 1600 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. అందులో మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు 1380, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 220 ఉన్నాయి. దాదాపు 92,294 మంది చిన్నారులున్నారు. అందులో 3 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలు 20,435 ఉండగా ఇందులో 13,567 మంది మగ పిల్లలు, 20,435 మంది ఆడపిల్లలు ఉన్నారు. అలాగే ఏడు నెల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలు సుమారు 64,859 ఉన్నారు. వీరిలో 33,034 మంది మగపిల్లలు, 31,825 ఆడపిల్లలు ఉన్నారు. ఐదేళ్లుదాటిన పిల్లలు దాదాపు 14,430 ఉంటారు. వీరందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని నిర్ణయించారు. బడులకు అంగన్‌వాడీ కేంద్రాలను అనుసంధానం చేసి చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యను అందించాలన్న లక్ష్యం ముందుకు సాగటం లేదు. జిల్లాలో 1600 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా... అందులో ఇప్పటికే 435 కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగుతున్నాయి. కాగా ఇప్పటి వరకు 177 అంగన్‌వాడీ కేంద్రాలను మాత్రమే షిఫ్టు చేశారు. ఇంకా షిఫ్టుచేయాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు 988 ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో గదుల కొరత కారణంగా అంగన్‌వాడీ కేంద్రాలను అనుసందానం చేయలేకపోతున్నట్లు తెలుస్తుంది. బడుల్లోనే అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగించాలంటే..? కొత్తగా అంగన్‌వాడీ భవనాలు అవసరం కానునాయి. ఈ సారి కొత్త భవనాలను మంజూరి చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. కొత్తగా అంగన్‌వాడీ భవన నిర్మాణాలు చేపడితే.. రానున్న విద్యాసంవత్సరంలో పూర్తి స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలు బడుల్లోనే కొనసాగేందుకు అవకాశముంది.

'ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడానికి సీఎం కృషి'



మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి

యాచారం: ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల టీఎస్ పీఆర్టీయూ సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్‌సీ బకాయిల చెల్లింపు, బదిలీలు, పదోన్నతుల కల్పనకు సీఎం అంగీకారం తెలిపారన్నారు. 4500 కోట్ల రూపాయల పీఆర్సీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఇవే నిధులతో ప్రాజెక్టు కడితే వేలాది మంది రైతులు బాగుపడతారని గుర్తు చేశారు. బంగారు తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం సీఎం ఎంతో తపిస్తున్నారని అందులో సహకారమందించాల్సిన అవసరముందని జనార్ధన్‌రెడ్డి అన్నారు. కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యనందించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్దితో

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి

వ్యవహరిస్తుందని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాలో పాఠశాలల సమస్యలు తీర్చడానికి తమ సంఘం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని జిల్లా టీఎస్‌పీఆర్టీయు అధ్యక్షుడు బి.జగన్‌మోహన్ చెప్పారు. ఈ సమావేశంలో ఆ సంఘ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, యాచారం ఎంపీపీ రమావత్‌జ్యోతి, జెడ్పీటీసీ కె.రమేష్‌గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రామకృష్ణయాదవ్, సర్పంచ్ మల్లిఖార్జున్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటి చైర్మెన్ వెంకటరమణారెడ్డి, మండల టీఎస్‌పీఆర్టీయూ సంఘ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏమీమా పాల్గొన్నారు.

క్రీడలు తప్పనిసరి: స్వప్న శ్యామ్‌సుందర్‌రెడ్డి



జ్ఞాపికలందజేస్తున్న స్వప్నశ్యామ్‌సుందర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): విద్యార్థులకు కీడలు తప్పనిసరి ఇంటర్నేషనల్ వాలీబాల్ ప్లేయర్ స్వప్నశ్యామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నేషనల్ స్పోర్ట్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు క్రీడల ఆవశ్యకత గురించి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వో ఈ వెంకటేశ్వరరావు, తెలంగాణ ఖోఖో సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు, జిల్లా హాకీ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి, కోచ్‌లు రవికుమార్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

'బీసీ రుణాలకు బడ్జెట్ విడుదల చేయాలి'

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): బీసీ కార్పోరేషన్ రుణాలకు వెంటనే బడ్జెట్‌ను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు కలెక్టర్ ఎం. రఘునందన్‌రావుకు వినతి పత్రం సమర్పించారు. 2014-15 సంవత్సరంలో బీసీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన రుణాలకు బడ్జెట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2015-16 సంవత్సరంలో ఎంతో మంది బీసీ లబ్దిదారులకు రుణాలు మంజూరు కాలేదని తెలిపారు. ప్రతిరోజు బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారని వివరించారు. ఈ ఏడాదికి ఇవ్వాల్సిన బీసీ రుణాలకు సంబంధించిన నేటికి కార్యాచరణ తయారు కాలేదని చెప్పారు. ఇప్పటికే ఎస్సీ కార్పోరేషన్ స్వయం ఉపాధి రుణాలు షెడ్యూల్ ఖరారు చేసిందని తెలిపారు. సర్కార్ స్పందించి పెండింగ్‌లో ఉన్న బీసీ కార్పోరేషన్ రుణాలను విడుదల చేయాలని, అలాగే ఈ సారి రుణాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన వారిలో ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహ్మాయాదవ్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌జీ, కార్యదర్శి మల్లేష్‌యాదవ్, వీరయ్య, ఓబీసీ జిల్లా ఇంచార్జ్ అశోక్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు జంగయ్యగౌడ్, కార్యదర్శులు వినోద్‌కుమార్, నరేంద్రకుమార్, కృష్ణ ముదిరాజ్, సతీష్ యాదవ్ ఉన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రమిస్తున్న బీజేపీ ఓబీసీ నాయకులు

జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా రత్నకళ్యాణి



రత్నకళ్యాణి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా ఆర్. రత్నకళ్యాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతక ముందు జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా పని చేసిన మహ్మద్ ఖాసీం హైదరాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు తహసీల్దారుగా పని చేసిన రత్నకళ్యాణి పదోన్నతిపై జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను అర్హులైన మైనార్టీలకు అందజేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.

'సీపీఎస్ రద్దుకు నేటి నుంచి నిరసన కార్యక్రమాలు'

ఆమనగల్లు: సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ జేఏసి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా టీఎన్‌జీవో కార్యదర్శి, ఆమనగల్లు తహసీల్దార్ లిగిశెట్టి రామ్మోహన్ తెలిపారు. బుధవారం బైక్ ర్యాలీలు, గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
8
మహేశ్వరం - శంషాబాద్
రంగారెడ్డి, బుధవారం 30 ఆగస్టు 2017
మహేశ్వరం । కందుకూరు । శంషాబాద్ । శంషాబాద్ రూరల్



ప్రతిఒక్కరూ దైవచింతనతో ముందుకు సాగాలి

కందుకూరు : ప్రతిఒక్కరూ దైవచింతనతో ముందుకు సాగాలని టీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త మనోహర్‌రెడ్డి తెలిపారు. మండలపరిధిలోని కొత్తగూడ గ్రామంలో నవశివాజీ యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నవీన్‌గౌడ్, క్రిష్ణ, రమేష్, సురేష్, సందీప్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని మరింత బలోపేతం చేయాలి

బీజేపీ కిసాన్‌మోర్చా ప్రధానకార్యదర్శి బి.పాపయ్యగౌడ్, జిల్లా అధ్యక్షుడు బి.నర్సింహారెడ్డి

కందుకూరు : రాబోయే సార్వత్రిక ఎన్నికల వరకు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి పార్టీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆపార్టీ కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బస్వ పాపయ్యగౌడ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం ఆపార్టీ మండల శాఖ అధ్యక్షుడు సాధ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిదిలోని ముచ్చర్ల గ్రామ పంచాయితీ అనుబంద గ్రామం ఊట్లపల్లి గ్రామానికి చెందిన 25మంది యువజనసంఘాల సభ్యులు పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడారు. వచ్చె ఎన్నికల్లో మహేశ్వరం నియో.జకవర్గం నుండి బీజేపీ అభ్యర్థి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దీనికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అధ్యక్షుడు అనేగౌని అశోక్‌గౌడ్, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు దేరంగుల క్రిష్ణయ్య, నాయకులు క్రిష్ణయ్య, బక్క మల్లేష్, రామక్రిష్ణ, బాలక్రిష్ణ, వెంకటేష్, యాదగిరి, సత్తయ్య, నర్సింహ్మ, కుమార్, హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.


బీజేపీలో చేరిన ఊట్లపల్లి గ్రామ యువకులు

ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్‌ఫండ్ వరం


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తీగల

కందుకూరు : ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని, వాటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలపరిధిలోని సాయిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల మంజూరు చెక్కులను అందజేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సాయిరెడ్డిగూడ గ్రామానికి చెందిన శ్రీకాంత్ డెంగీ జ్వరంతో బాధపడుతుండగా అతనికి వైద్యపరీక్షల నిమిత్తం రూ.36వేల నిధులు మంజూరయ్యాయని అన్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన ప్రియాంక కడుపునొప్పితో బాధపడుతుండగా వైద్యపరీక్షల నిమిత్తం 9వేల నగదును మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వి. గోవర్ధన్‌నాయక్, టీఆర్ఎస్ నాయకులు లక్ష్మినర్సింహ్మారెడ్డి, పున్న బిక్షపతి, కె.సదానంద్‌గౌడ్, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

‘సాక్షభారత్ కో-ఆర్డినేటర్ల వేతనాలు పెంచాలి’


వినతిపత్రం ఇస్తున్న సాక్షరభారత్ కోఆర్డినేటర్లు


కందుకూరులో..

మహేశ్వరం : వయోజన విద్యాశాఖ, సాక్షర భారత్ కార్యక్రమం మండల, గ్రామ కో ఆర్డినేటర్ల గౌరవ వేతనాలు పెంచాలని కోరుతూ మంగళవారం ఎంపీపీ స్నేహ, ఎండీవో నీరజలకు మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ ఎండి నయూమ్ ఖాన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కో ఆర్డినేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు నెల నెలా వేతనాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బిల్లులు తక్షణమే చెల్లించాలన్నారు. సాక్షర భారత్ కార్యక్రమాన్ని పొడిగించాలన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఒకటైన సాక్షర భారత్ కార్యక్రమాన్ని పొడిగించడంతోపాటు వేతనాలు పెంచి ప్రతినెలా వేతనాలు అందేలా సంబంధిత ఉన్నతాధికారులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండలంలోని సాక్షర భారత్ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

కందుకూరు : సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ల సమస్యలను పరిష్కరించాలని మండల సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ బర్కం వెంకటేష్ కోరారు. మంగళవారం సాక్షరభారత్ కో-ఆర్డినేటర్లతో కలిసి ఆర్డీవో రవీందర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 2010 నుంచి గ్రామాల్లో నిరక్షరాస్యతను నిర్మూలించడానికి పని చేస్తున్న తమను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. తమకు ఉద్యోగ భద్రత, కల్పించి, గౌరవ వేతనాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను ఆర్డీవోకు విన్నపించుకున్నామని, ఆయన సానుకూలంగా స్పందించి, తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు హామీ ఇచ్చారన్నారు.

మృతుడి కుటుంబసభ్యులను
పరామర్శించిన ఎమ్మెల్యే


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్‌రూరల్ : రోడ్డుప్రమాదంలో మృతి చెందిన ప్రధానోపాధ్యాయుడు నక్క గోపాల్ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మంగళవారం పరామర్శించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని ప్రభుత్వపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న గోపాల్ సోమవారం పాల్మాకులకు వస్తుండగా కారు ఢీకొని మృతిచెందిన విషయం తెలిసిందే.. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కె.చంద్రారెడ్డిలు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుష్మారెడ్డి, మోహన్‌రావు, ఇస్తారి, సంతోష్‌గౌడ్, సుదర్శన్, భిక్షపతి, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్పంచ్ జన్మదినం


కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్‌రూరల్ : మండలపరిధిలోని హామీదుల్లానగర్ సర్పంచ్ దౌనకర్‌గౌడ్ (రవి గౌడ్) పుట్టినరోజు వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పుట్టిన రోజు వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. వేడుకల్లో శక్క రత్నం, సత్యనారాయణగౌడ్, మహేందర్‌రెడ్డి, సిద్దులు, మంజులభిక్షపతి, శ్రీనివాస్, చందర్‌నాయక్ పాల్గొన్నారు.

‘సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ నిరంతరం కృషి’


మాట్లాడుతున్న చెన్నకేశవరెడ్డి

కందుకూరు : ఉపాధ్యాయుల సమస్యలపై పీఆర్టీయూ సంఘం వెన్నంటి ఉండి నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు రాంభూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌యాదవ్‌తో కలిసి మాట్లాడారు. త్వరలో ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్‌తో బదిలీలు ఉంటాయన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందులోభాగంగానే సెప్టెంబర్ 1న భోజన విరామ సమయంలో ప్రతి పాఠశాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్‌గౌడ్, పీఆర్టీయూ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, ఎం.డేవిడ్, మండల విద్యాధికారి మద్దుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాంభూపాల్ రెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఎన్.తిరుమలేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

‘సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలి’


వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న రామ్మోహన్

కందుకూరు : ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని టీఎన్‌జీవోఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ పి.క్రిష్ణకుమార్, టీఎన్‌జీవోఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.యశ్వంత్‌లతో కలిసి మండలకేంద్రంలో గోడపత్రికను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడారు. ‘సీపీఎస్ అంతం.. ఉద్యోగుల పంతం’ అనే నినాదంతో బుధవారం జిల్లావ్యాప్తంగా ఆయా మండలకేంద్రాల్లో నిరసన ర్యాలీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం భోజన సమయంలో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాలకిషన్, వీఆర్‌వోలు రమేష్‌బాబు, రామస్వామి, క్రిష్ణ, సుదర్శన్, గీతారాణి, రామాంజనేయులు, గణేష్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

‘రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి’

కందుకూరు : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఫార్మాసిటీతో ప్రజలకు కలిగే లాభనష్టాలను అంచనా వేయడానికి 30న మండలకేంద్రంలో అఖిలపక్ష పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పార్టీల మండల శాఖ అధ్యక్షులు ఎస్.కృష్ణానాయక్, సాధ మల్లారెడ్డి, ఎగ్గిడి సత్తయ్య తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బొక్క జంగారెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఈప్రాంత రైతులు, ప్రజలతో ఎలాంటి చర్చలు జరుపకుండా ఏకపక్ష నిర్ణయాలతో విషపూరితమైన ఫార్మాకంపెనీల ఏర్పాటుకు సమాయత్తమవుతుందన్నారు. దీనికిగాను బుధవారం మండలకేంద్రంలోని సామ నర్సింహ్మారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న అఖిలపక్ష పార్టీల సమావేశానికి మాజీ హోంశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి, బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, సైంటిస్టులు పాల్గొననున్నట్లు తెలిపారు.

హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలి : ఆర్డీవో


మాట్లాడుతున్న ఆర్డీవో రవీందర్‌రెడ్డి

కందుకూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం లక్ష్యాలను పూర్తిచేయాలని ఆర్డీవో సిహెచ్.రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం మండలపరిషత్ కార్యాలయంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన ఎంటీఎం సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత వర్షాలకు ప్రతిగ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో అనురాధ, తహసీల్దార్ పి.క్రిష్ణకుమార్, విద్యుత్, పీఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల ఏఈలు చక్రపాణి, అనీల్‌కుమార్, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

కేశంపేట: మండల పరిధిలోని కాకునూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ల నర్సింహ్మాగౌడ్‌ను జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శంకర్ పరామర్శించారు. నర్సింహ్మాగౌడ్ భార్య సౌజన్య మంగళవారం గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకొని పలువురు నాయకులు సానుభూతిని తెలియజేశారు.

పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడిగా మహేశ్వర్‌రెడ్డి

కేశంపేట: మండల పీఆర్‌టీయూటీఎస్ మండలశాఖ అధ్యక్షుడిగా ఎక్లాస్‌ఖాన్‌పేట ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహేశ్వర్‌రెడ్డి ఎన్నికయ్యారు. లింగంధన ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నర్సింలు ప్రధానకార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు.

ముఖాముఖి



ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి

కె.యాదయ్య, సర్పంచ్, కంసాన్‌పల్లి

షాద్‌నగర్ రూరల్: గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల నిధులు మంజూరు చేస్తున్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయి, ప్రజలు ఏవిధంగా సహకారం అందిస్తున్నారని ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి సర్పంచ్ కె.యాదయ్యతో ఇంటర్వ్యూ.

ప్ర: గ్రామాభివృద్ధిని ఏ విధంగా ముందుకు తీసుకుపోతున్నారు?

జ: ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నాం. కంసాన్‌పల్లితో పాటు శివారు తండాల్లో 38లక్షలతో సీసీ రోడ్లు నిర్మించాం.

ప్ర: పారిశుద్ధ్యం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: ఇప్పటి వరకు 14 లక్షలతో అంతర్గత మురుగుకాల్వలు నిర్మించాం. మరిన్ని మురుగుకాల్వల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాం.

ప్ర: అరుణోదయ సంస్థ సహకారం ఏవిధంగా ఉంది?

జ: గ్రామాభివృద్ధికి అరుణోదయ సంస్థ సహకారం అందిస్తుంది. ఇప్పటి వరకు జీవనోపాధి కోసం గ్రామస్థులకు 140 పాడి ఆవులు, 15 మందికి గొర్రెలు, తాగునీటి కోసం 14సింథటిక్ ట్యాంకులిచ్చారు.

సీపీఎస్ ఉద్యోగులు నిరసన

కొత్తూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు స్థానిక ఇంచార్జీ ఎంపీడీవో చంద్రకళకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు సీపీఎస్ లీవ్ మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు చక్రధర్, లక్ష్మీనర్సింహ్మా, నరేందర్‌రెడ్డి, రవీందర్, శ్వేత, అలివేలు, వినోద, మాధవి, సురేందర్ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతీ, యువకులకు

ఉచిత శిక్షణ

కొత్తూర్: 18 సంవత్సరాలు నిండిన నిరుద్యోగ యువతీ, యువకులకు పలు ట్రేడ్‌లపై స్టెప్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు వెలుగు ఏపీఎం వెంకటేశ్ తెలిపారు. విద్యార్హతలు, ఆధార్, వయస్సు ధృవీకరణ, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ పోటోలతో శంషాబాద్ రాళ్లగూడ రోడ్డులో గల స్టెప్ కార్యాలయానికి తరలివెళ్లాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8008541919 సెల్‌నెంబర్‌కు సంప్రదించాలని వెంకటేశ్ పేర్కొన్నారు. హోటల్ మేనేజ్‌మెంట్, సేల్స్ అసోసియేట్, టైలరింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రీసర్వే

● ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్ అర్బన్: భూ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నందునే ప్రభుత్వం రీసర్వేను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బుజ్జినాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూసమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందునే ప్రభుత్వం భూసర్వే, రెవెన్యూ రికార్డులను సరిదిద్దుతోందని పేర్కొన్నారు. భూముల రికార్డుల్లో నెలకొన్న పొరపాట్ల వల్ల రైతుల ఇబ్బందులు తొలగిపోతే సగం సమస్యలు తీరినట్లేనని ప్రతి ప్రజాప్రతినిధులు సహకరించి భూముల రీసర్వే విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఏకరువు పెట్టారు. ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల బిల్లులు, మంచి నీటి ట్యాంకర్ల బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా చాలా సమస్యలు నెలకొంటున్నాయని వెల్లడించారు. ప్రజా సమస్యలు వినాల్సిన అధికారులు సర్వసభ్య సమావేశానికి రాకుండా కిందిస్థాయి అధికారులను పంపించడం ఏమిటని ప్రశ్నించారు. ఎక్సైజ్ అధికారులు సమావేశాలకు రాకుండా ప్రజా ప్రతినిధులను అగౌరవ పరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ లింగారం యాదమ్మపెంటయ్య, జడ్పీటీసీ అరుణాగోవింద్‌నాయక్, తహసీల్దార్ రామారావు, ఎంపీడీవో రాజేశ్వరి, వైస్ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణయాదవ్, ఎంఈవో శంకర్‌రాథోడ్, అన్ని శాఖల అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు సాధనకు..

కదిలిన అఖిలపక్షాలు



మహాధర్నాలో అఖిలపక్ష నాయకులు

షాద్‌నగర్: నియోజకవర్గ ప్రాంత రైతాంగాన్ని ఆశల పల్లకిలోకి నెట్టిన లక్ష్మీదేవిపల్లి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు సాధనకై ప్రతిపక్ష పార్టీలు ఏకమయ్యాయి. అఖిలపక్షంగా ఏర్పడి పోరాటానికి శ్రీకారం చుట్టాయి. పాలమూరు అధ్యయన వేదిక పిలుపు మేరకు సోమవారం కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, బీఎస్‌పీలతో పాటు తెలంగాణ జేఏసీ, పాలమూరు అధ్యయన వేదికతో పాటు ప్రాజాసంఘాలు షాద్‌నగర్‌లో మహాధర్నాను నిర్వహించిన విషయం విధితమే. బీజేపీ నేతలు సైతం లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్మించాల్సిన పద్మారం గ్రామాన్ని సందర్శించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీలన్నీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని చేపట్టడంతో రైతులు సైతం ఉద్యమానికి సన్నద్ధమవుతున్నారు. ఎలాంటి సాగునీటి ప్రాజెక్టులు లేని షాద్‌నగర్ నియోజకవర్గ రైతాంగం వర్షాలపై, భూగర్భజలాలపై ఆధారపడి పంటలను సాగుచేస్తున్నారు. అయితే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో సాగునీరు అందిస్తామని, ఇందుకోసం కొందుర్గు మండలంలోని లక్ష్మీదేవిపల్లి వద్ద ప్రాజెక్టును నిర్మిస్తామని ఉద్యమనేతగా, మహబూబ్‌నగర్ ఎంపీగా కేసీఆర్ గత పదేళ్ల నుంచి ప్రచారాస్త్రంగా వినియోగించారు. అధికారం అప్పగిస్తే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును సాధిస్తామని అన్ని పార్టీలు ప్రచారం చేశాయి. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి సర్వే కోసం నిధులు మంజూరు చేయించారు. ఎన్నికల్లో టీఆర్‌ఎస్ విజయం సాధించి, కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిజైన్‌ను పూర్తిగా మార్చి, లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టారు. భీమా ప్రాజెక్టు నుంచి కాకుండా శ్రీశైలం నుంచి ప్రాజెక్టుకు నీరు తెచ్చే విధంగా పనులకు శ్రీకారం చుట్టి, లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టారు. దాంతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ప్రాధాన్యతను, షాద్‌నగర్ ప్రాంత రైతుల దుస్థితిని అసెంబ్లీలో వివరించడంతో సర్వే పనుల కోసం సీఎం కేసీఆర్ ఆదేశించారు. అయితే నేటి వరకు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడంతో ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి ఉద్యమానికి శ్రీకారం చుట్టాయి. గత కొన్నేళ్ళుగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలం అడుగంటి వెయ్యి ఫీట్ల లోతు బోర్లు వేసినా.. నీరు రాని పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాభావ పరిస్థితులతో షాద్‌నగర్ ప్రాంతం ఎడారిగా మారే అవకాశం ఉన్నందున వ్యవసాయంపైననే ఆధారపడి జీవనం గడుపుతున్న రైతులు సైతం ఉద్యమానికి సన్నద్ధమవుతున్నారు. అధికార పార్టీ నేతలను సైతం కలుపుకుని పార్టీలకు అతీతంగా ఉద్యమించి లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును సాధించుకోవాలన్న భావన వ్యక్తమవుతోంది.

నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి

షాద్‌నగర్ టౌన్: ఆర్టీసీ కండక్టర్లపై డిపోలో విధులు నిర్వహిస్తున్న అధికారులు అమానుషానికి పాల్పడుతున్నారని టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో అధ్యక్ష కార్యదర్శులు కుర్మయ్య, వెంకటయ్యలు ఆరోపించారు. మంగళవారం డిపో ఆవరణలో గేట్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కండక్టర్ల డ్యూటీ బుకింగ్ చేసే బుకింగ్ క్లర్క్ కండక్టర్ల డ్యూటీల విషయంలో అమానుషానికి పాల్పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు సంస్థ నిబంధనలను ఉల్లంఘిస్తున్న బుకింగ్ క్లర్క్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'అఖిలభారత సదస్సును జయప్రదం చేయాలి'

షాద్‌నగర్ టౌన్: ప్రజాస్వామిక హక్కుల సమన్వయ సంస్థగా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో హైదరబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేఖంగా అఖిలభారత సదస్సును నిర్వహిస్తున్నట్లు పౌరహక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో విడుదల చేశారు. సదస్సుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శివాజీ, రాంచందర్, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

ప్రార్థనకు ఒకే ఉపాధ్యాయుడు హాజరు



ప్రార్థన చేయిస్తున్న ఎంపీడీవో

కేశంపేట: మండల పరిధిలోని చౌలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రార్థనకు ఒకే ఉపాధ్యాయుడు హాజరయ్యాడు. మిగతా ఏడు మంది ఉపాధ్యాయుడు ప్రార్థనకు గైర్హాజరయ్యారు. ఎంపీడీవో పద్మజ మంగళవారం చౌలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రార్థనా సమయానికంటే ముందు ఎంపీడీవో పాఠశాలకు వెళ్లారు. పాఠశాల హెచ్‌ఎం జోసఫ్‌రెడ్డి ఒక్కడే విధులకు హాజరయ్యారు. దీంతో ఎంపీడీవో మిగతా ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వెంట ఈవోఆర్డీ మనోహర్‌రెడ్డి, కార్యదర్శి హన్మంత్‌రెడ్డి, టీఏలు రజిత, మహేందర్ తదితరులున్నారు.

మండలస్థాయి స్కూల్‌గేమ్స్‌కు క్రీడాకారుల ఎంపిక



కొత్తూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పోటీలు

కొత్తూర్: మండల స్థాయి స్కూల్‌గేమ్స్ క్రీడాకారులను మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాల గ్రౌండ్ పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేశారు. కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ ఆటలకు నిర్వహించిన పోటీలలో బాలబాలికలు పాల్గొన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 31న నాట్కో గ్రౌండ్‌లో నిర్వహించే జోనల్ పోటీలలో పాల్గొంటారని పీడీ విజయ్‌సాగర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎజ్‌కేఎల్, పుణ్యవతీ, సత్యం, శ్రీలత, మిథిలేశ్వరీ పాల్గొన్నారు.

చౌదరిగూడలో..

చౌదరిగూడ: ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ బాల్‌రాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సూన గేమ్ ఫెడరేషన్ ఆటలపోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థి దశలో ఏ రంగంవైపు విద్యార్థులు మొగ్గుచూపితే జీవితంలో ఆయా రంగాల్లో రాణించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పెద్దఎల్కిచర్ల సీనియర్ విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, కోకోలో మొదటి బహుమతి పొందగా, కబడ్డీ, వాలీబాల్‌లో చౌదరిగూడ, కొక్కోలో ఇంద్రానగర్ పాఠశాలలు ద్వితీయ బహుమతులు పొందాయి. జూనియర్ స్థాయిలో బాలికలు కబడ్డీలో పెద్దఎల్కిచర్ల మొదటి బహుమతి పొందగా కేజీబీవీ విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలమణి, ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్యామల, పీఈటీలు పాల్గొన్నారు.

'మధ్యాహ్నభోజన నిర్వహకుల వేతనాలు పెంచాలి'



ఎంఈవోకు వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు

షాద్‌నగర్ అర్బన్: వేతనాలు పెంచాలని పాఠశాలల మధ్యాహ్నభోజన నిర్వహకులు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈవో శంకర్‌రాథోడ్‌కు వినతి పత్రం అందించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్ర నిర్వాహకులకు ప్రభుత్వం అప్పగించాలని చూస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని కొన్ని మండలాల్లో అక్షయపాత్ర నిర్వాహకుల వల్ల మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందడం లేదని వివరించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాత్రమే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని పేర్కొన్నారు. తమకు వేతనాలు పెంచి, స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనం అప్పగించకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కవిత, చిట్టెమ్మ, శమంత పాల్గొన్నారు.

మొక్కుబడిగా.. వైద్య సేవలు



రోగులు లేక వెలవెలబోతున్న ఆమనగల్లు హోమియోపతి వైద్యశాల

- కాంపౌండర్‌తో కొనసాగుతున్న ఆమనగల్లు హోమియో వైద్యశాల
- పట్టించుకోని అధికారులు



వైద్య సేవలందిస్తున్న కాంపౌండర్ బ్రహ్మానందం

ఆమనగల్లు: పట్టణంలోని హోమియోపతి వైద్యశాల మొక్కుబడిగా పనిచేస్తోంది. ఆసుపత్రి బాగోగులు ఎవరు పట్టించుకోవడం లేదు. సమస్యల సుస్తితో ఆసుపత్రి పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యింది. నాలుగేళ్లుగా డాక్టర్ లేక ఆసుపత్రిపై రోగుల ఆశలు సన్నగిల్లుతున్నాయి. క్రమంగా ప్రతి యేడు రోగుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. ఖాళీగా ఉన్న వైద్యుడి పోస్టు భర్తీ విషయంలో ఎవరు చొరవ తీసుకోవడం లేదు. ఆయుష్ అధికారులు కూడ ఆసుపత్రిని సందర్శించక సమస్యలు పట్టించుకోక ఆసుపత్రి ఉన్న ప్రయోజనం లేకుండా పోతోంది. గత మూడు దశాబ్దాల క్రితం ఆమనగల్లు పట్టణంలో హోమియోపతి వైద్యశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఆసుపత్రికి రోగుల తాకిడి అధికంగా ఉండేది. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు కలిపి ఒకే హోమియోపతి వైద్యశాల ఆమనగల్లులో ఉంది. అద్దె భవనంలో ఉన్న ఆసుపత్రిని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోకి మార్చారు. సొంత భవనం లేని ఆసుపత్రికి ఐదేళ్ల క్రితం రూ.10 లక్షలు వెచ్చించి భవనాన్ని నిర్మించారు. కాగా 2003 మే15న ఆసుపత్రిలో పనిచేసే డా.శంకరయ్యను జడ్చర్లకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో నేటికి ఎవరిని నియమించలేదు. ఆసుపత్రికి కాంపౌండర్ బ్రహ్మానందమే ఆసుపత్రికి ప్రస్తుతం పెద్దదిక్కుగా మారాడు. హోమియేపతి వైద్యశాలలో ఒకే ఒక్క రెగ్యులర్ పోస్టు ఉంది. పార్ట్ టైమ్ స్వీపర్ మరోకరు కొనసాగుతున్నారు. డాక్టర్ పోస్టు ఖాళీగా ఉండడంతో కాంపౌండరే నాలుగేళ్లుగా వచ్చిన రోగులకు తన పరిధికి లోబడి సేవలందిస్తున్నాడు. డాక్టర్ లేని కారణంగా రోగుల సంఖ్య కూడ పూర్తిగా పడిపోయింది. ప్రస్తుతం రోజుకు 10, 12 మంది వస్తున్నట్లు రికార్డులు చూపుతున్నాయి. డాక్టర్ పోస్టు భర్తీ గురించి పలుమార్లు మండల సమావేశాల్లో కూడ ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్యను ప్రస్తావించిన నేటికి స్పందన లేదు. డాక్టర్ పోస్టుల భర్తీ లేక ఆమనగల్లు ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టు భర్తీ చేయడం లేదని తెలిసింది. కొన్ని సందర్భాల్లో కాంపౌండర్ సెలవు పెడితే ఆసుపత్రి మూసేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులు, అదికారులు చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టు భర్తీ చేసి వైద్య సేవలు మెరుగు పరచాలని స్థానికులు కోరుతున్నారు.

డాక్టర్ పోస్టు భర్తీ చేయాలి..

పత్యనాయక్, ఎంపీటీసీ, ఆమనగల్లు



నాలుగేళ్లుగా వైద్యుడి పోస్టు ఖాళీగా ఉంది. దీంతో దీర్ఘకాళిక రోగులు వైద్య సేవలందక ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీగా ఉన్న వైద్యుడు పోస్టు భర్తీ విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. నాలుగు మండలాలకు కూడలిగా ఉన్న హోమియో పతి వైద్యశాల స్థాయిని కూడ పెంచి అందుకనుగుణంగా డాక్టర్లను, సిబ్బందిని నియమించాలి.

కారోబార్లకు గుర్తింపేదీ.?

- ఏళ్లుగా పనిచేస్తున్నా.. గుర్తించని ప్రభుత్వం
- చాలీచాలనీ జీతాలతో దుర్భర జీవితం గడుపుతున్న వైనం
- గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర...
- వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకోలు



కీసర: గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించేది కారోబార్లే.. గ్రామంలో ప్రభుత్వాదాయానికి గండిపడకుండా గ్రామంలో నిరంతరం పర్యవేక్షిస్తూ, గ్రామాభివృద్ధికి సైనికుల్లా పని చేసేవారు కారుబార్లు. ప్రభుత్వాలు ప్రజల కోరకు ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టిన మొదట ఉన్నత అధికారులు సంప్రదించాల్సింది అంటే అర్థం చేసుకోవచ్చు గ్రామపంచాయతీ కార్యాలయంలో వారి పాత్రేంటో. మనిషి పుట్టినా, చనిపోయినా విషయాన్ని ధృవికరించి పంచాయతీ కార్యదర్శికి తెలియజేసేది వారే. కాగా గ్రామాభివృద్ధికి వెట్టి చాకిరీ చేస్తున్న ప్రభుత్వాలు తమ కష్టాలను గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలనీ వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నా.. ప్రభుత్వాలు కనుకరించి వేతనాలు పెంచడం సరికాదు కదా.. ఉన్న జీతాలను కూడా సక్రమంగా ఇవ్వడం లేదని సిబ్బంది వాపోతున్నారు. కాగా జిల్లాల్లో 77 గ్రామ పంచాయతీలు ఉండగా, అందుల్లో 42 మంది పంచాయతీ కార్యదర్శులు మిగతా గ్రామాలకు ఇన్‌చార్జిలున్నారు. కాగా ఇంచార్జ్‌గా ఉన్న గ్రామాలల్లో మొత్తం గ్రామపంచాయతీ కార్యాలాపాలు, ప్రభుత్వ పథకాల అమలు ఇలా ప్రతి ఒక పనిని చేస్తూ పెనుభారంతో విధులు నిర్వహిస్తున్నారు. పని ఒత్తిడి వల్ల కొంతమంది కారోబార్లు ఆనారోగ్యాల భారిన పడుతుంటే, మరికొంత మంది ఉన్నత అధికారుల చేత మాటలు పడుతున్నారు. హరితహారంలో మూడో విడతలో భాగంగా జిల్లా ఉన్నతాధికారి కీసర మండలంలోని ఓ గ్రామంలో పర్యటించారు. పర్యటించిన సమయంతో ఆ గ్రామంలో హరితహారం పథకం ముందుకు పడకుండా సరైనా రీతిలో గుంతలు తీయకుండా, ఎరువు, కట్టేలు లేకపోవడం, గ్రామంలో పారిశుధ్యం లోపించడం వంటి పనులల్లో నిర్లక్ష్యం వహించడంతో ఉన్నత అధికారి పంచాయతీ అధికారిని నిలదీశాడు. దీంతో కార్యదర్శి నేను ఇన్‌చార్జి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నానని, పూర్తి బాధ్యత పంచాయతీ కారోబార్లదేనని అనడంతో ఆ ఉన్నతాధికారి సదరు కారోబార్‌పై నిప్పులు చెరిగాడు.దీంతో చేసేదేమీ లేక మండల, గ్రామస్థాయి అధికారులు ఆడిన ఆటలో బలిపశువయ్యాడు. ఇలా అనేక కార్యక్రమాలల్లో అధికారులు ఎలాంటి తప్పులు చేసిన చివరకు చివాట్లు పడేది మాత్రం బిల్ కలెక్టర్లేనని, అధికారులు మమల్ని బిల్‌కలెక్టర్లుగా కాకుండా కనీసం మనషులుగా కూడా చూడటం లేదని కారోబార్లు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలుకు ఉదయం అరుగంటలకే విధుల్లో మునిగిపోవాల్సి వస్తుందని, కుటుంబ అలనపాలనకు దూరంగా ఉంటూ జైలు జీవితం గడుపుతున్నామని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి కారోబార్లను పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

రెగ్యులరైజ్ చేయాలి..

రమేష్, కారోబార్



గత 20 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో కారోబార్‌గా విధులు నిర్వర్తిస్తున్నాను. చాలీచాలనీ వేతనాలతో కుటుంబ పోషణ పెనుభారంగా మారింది. స్వరాష్ట్రంలోనైనా ప్రభుత్వం మమల్ని గుర్తించి ఉద్యోగాలను రెగ్యాలరైజ్ చేస్తారని ఎదురుచూస్తున్నాం.



రేపే.. ఆఖరు

- రేపటితో ముగియనున్న అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం గడువు
- ఆన్‌లైన్‌లో సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం
- ఎంపికైతే రూ.10లక్షలతో అత్యాధునిక ప్రయోగశాల ఏర్పాటు



వికారాబాద్ (ఫీచర్స్): ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక పరికరాలతో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అటల్ టింకరింగ్ ల్యాబ్(ఏటీఎల్) పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి దరఖాస్తుల సమర్పణకు గడువు గురువారంతో ముగియనుంది. ఈ పథకం కింద ఎంపికయ్యే పాఠశాలల్లో రూ.10 లక్షల ఖర్చుతో అత్యాధునిక ప్రయోగశాలను ఏర్పాటు చేస్తారు. దరఖాస్తు చేసుకున్న పాఠశాలలను సంబంధిత అధికారులు 3 దశల్లో పరిశీలన నిర్వహించిన అనంతరం ఎంపిక చేస్తారు.

దరఖాస్తు విధానం..

ఈ పథకం కింద ప్రయోగశాలల ఏర్పాటుకు ఆసక్తి గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్తి వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ముందుగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఐటీఐ.జీఓవి.ఇన్ వెబ్ సైట్‌ను ఓపెన్ చేయాలి. అందులో అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలతో పాటుగా పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది. కింది భాగంలో ఎరుపు రంగులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ అని సూచిస్తూ అక్షరాలు ఉంటాయి. వాటి మీద క్లిక్ చేస్తే దరఖాస్తు ఫారం కనిపిస్తుంది. అందులో అడిగిన వివరాలను క్రమపద్దతిలో నమోదు చేయాలి.

ఎంపిక విధానం..

ఆన్‌లైన్ అందిన దరఖాస్తులను సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు మొదటిదశలో పరిశీలన చేస్తారు. ప్రభుత్వం కోరినట్లుగా పూర్తి వివరాలు పొందుపరచి బడి ఉండి, పాఠశాలలో ల్యాబ్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజులలోపు కేంద్రం ప్రత్యేకంగా నియమించిన పరిశీలనా బృందం పాఠశాలను సందర్శిస్తుంది. అనంతరం 20 రోజుల తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నీతి అయోగ్ అధికారులు మరోమారు పాఠశాల స్థితిగతులను పరిశీలిస్తారు. ఇలా పలు దఫాలుగా జరిపిన పరిశీలన అనంతరం పాఠశాలల ఎంపికను పూర్తి చేస్తారు.

రూ.10లక్షలతో ప్రయోగశాల

కేంద్ర ప్రభుత్వం సూచించిన నిబంధనలన్నీ ఉన్న పాఠశాలను అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం కింద ఎంపిక చేస్తారు. ఆ పాఠశాలలో రూ.10 లక్షల ఖర్చుతో అత్యాధునిక ప్రయోగశాలను ఏర్పాటు చేస్తారు. 6-10 తరగతుల వరకు విజ్ఞాన శాస్త్ర అధ్యయనానికి అవసరమైన అన్ని వసతులను, పరికరాలను కల్పిస్తారు. సువిశాల ప్రయోగశాల ఏర్పాటుతో పాటు సంబంధిత ప్రయోగ సామాగ్రి, రసాయనాలు, ముడిసరుకులు అందుబాటులో ఉంచుతారు. దీంతో విద్యార్థులు ప్రయోగాత్మక పద్దతుల్లో విద్యను అభ్యసించడం ద్వారా శాస్త్రీయ సంగతులను, వాటిపై పట్టును పెంపొందించుకునే వీలు కలుగుతుంది.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో..

జాగృతి కవితాంజలి కవి సమ్మేళనం

తాండూరు: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 31న తాండూరులో జాగృతి కవితాంజలి కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు జాగృతి జిల్లా బాధ్యులు రామకృష్ణరాజు తెలిపారు. ఆగస్టు 2 నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు వికారాబాద్ జిల్లా కవులతో కవి సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఊరు, బాల్యం, జీవన విధానం, వృత్తులు, భాషా, సంస్కృతి, కళలు, ప్రకృతి వాటిపై కవితాంశం ఉంటుందని పేర్కొన్నారు. కవులు తమ కవితలు మూడు నిమిషాల కంటే ఎక్కువ చదవరాదని, కవి ఒక పేజీకి మించరాదని, ప్రక్రియ వచన కవిత, గేయ పద్యం ఏదైనా చదవచ్చని తెలిపారు. కవులు కవితాశుద్ధప్రతిని సమర్పించాలని, కవిత ఉన్న పేజీపై చిరునామా, పాస్‌ఫొటో సైజ్ ఫొటో, కవులు అధికసంఖ్యలో పాల్గొ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. పాల్గొన్న కవులందరికీ ప్రశంసాపత్రాలతో పాటు శాలువాలతో సన్మానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధానకార్యదర్శి అమ్మంగి వేణుగోపాల్, నవీన్‌చారి పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కవితా సమ్మేళనంలో పాల్గొనదలచిన కవులు, వేధావులు 9440842663 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

నీలి విప్లవానికి..
వరుణ గండం



- ఆశలన్నీ వరుణుడిపైనే
- నీరు లేక వెలవెలబోతున్న చెరువులు, కుంటలు
- ఈ ఏడాది 94.68 లక్షల చేప పిల్లలు వదిలేలా కార్యాచరణ
- గత ఏడాది కంటే మూడు రెట్ల లక్ష్యం నిర్దేశించుకున్న మత్స్య శాఖ
- 10 ప్రాజెక్టులు సహా 92 శాఖాపరమైన చెరువులు 600లకు పైగా గ్రామ పంచాయతీ చెరువుల్లో పెంపకానికి నిర్ణయం
- ప్రస్తుతం ఒక్క కోట్‌పల్లి ప్రాజెక్టులోనే నీరు

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్): చేప పిల్లల పంపిణీకి పెద్ద కష్టం వచ్చింది.. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి చేపల పెంపకానికి అనువుగా నీరు చేరుకోకపోవడంతో చేప పిల్లల పంపిణీకి ఇబ్బందికరంగా పరిణమించింది. వరుణుడు కరుణించకపోవడంతో జిల్లాలోని సాగునీటి వనరులు, చెరువులు, కుంటలు నీరు లేక వెలవెలబోతున్నాయి. వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా జిల్లాలో సరిపడా వర్షాలు కురియక ఆశించిన స్థాయి లో నీరు చేరుకోలేదు. కురిసిన వర్షాలతో కొన్ని చెరువులు, కుంటల్లో మాత్రమే కొంత మేరకు మాత్రమే నీరు చేరుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత చేప పిల్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రభుత్వం ప్రారంభిస్తోంది. సింగూర్ ప్రాజెక్టులో చేప పిల్లలను వదిలి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే జిల్లాలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. నీటి వనరుల్లోకి చేప పిల్లల వదలాలంటే నీటి నిలువ సామర్థ్యంలో కనీసం 33 శాతమైనా నీరు ఉండాలి. జిల్లాలో ఒక్క కోట్‌పల్లి ప్రాజెక్టు మినహా మిగతా ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో కూడా చేప పిల్లలు వదలలేని పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో చేపల పెంపకానికి ప్రస్తుతం కోట్‌పల్లి ప్రాజెక్టు ఒక్కటే సిద్ధంగా ఉంది. భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువుల్లోకి నీరు చేరితే గానీ చేప పిల్లలు వదలలేని పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో మత్స్య శాఖ పరిధిలో కోట్‌పల్లి, లక్నాపూర్, నందివాగు, సర్పన్‌పల్లి, కొంశెట్‌పల్లి, అల్లాపూర్, జుంటుపల్లి, చిన్నవాగు, కక్రవేణి, శ్రీ రాముల వారి ప్రాజెక్టులతో పాటు మొత్తం 92 చెరువులు ఉన్నాయి. అంతే కాకుండా 600లకు పైగా గ్రామ పంచాయతీ చెరువులను చేపల పెంపకానికి గుర్తించారు. జిల్లాలో 93 మత్స్య సహకార సంఘాలు ఉన్నాయి. ఈ ఏడాది జిల్లా పరిధిలోని నీటి వనరుల్లో 94.68 లక్షల చేప పిల్లలను ఉచితంగా వదిలే విధంగా జిల్లా మత్స్య శాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. గత ఏడాది జిల్లాలో 30 లక్షల చేప పిల్లలను వదలగా, 1700 టన్నుల చేప పిల్లలు ఉత్పత్తి అయ్యాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది మూడు రెట్ల సంఖ్యలో చేప పిల్లలను వదలాలని జిల్లా మత్స్య శాఖ నిర్ణయించగా, చేప పిల్లలను వదలడానికి అవకాశం లేకుండా నీరు లేక వనరులు వెలవెలబోతున్నాయి. భారీ వర్షాలు కురియకపోతే చెరువులు, కుంటల్లో చేప పిల్లలు వదలలేని పరిస్థితి ఏర్పడుతుంది. వరుణుడు కరుణించి భారీ వర్షాలు కురిపించాలని అధికారులు ఎదురు చూస్తున్నారు. వారం రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన ప్రకటనతో మత్స్య శాఖ అధికారులు వరుణుడి కటాక్షం కోసం గంపెడాశతో ఎదురు చూస్తున్నా రు. చెరువుల్లోకి నీరు చేరిన తరువాతనే జిల్లాలో చేపలను చెరువులు, కుంటల్లోకి చేప పిల్లలను వదిలే కార్యక్రమం చేపట్టాలని జిల్లా మత్స్య శాఖ నిర్ణయించింది. పరిస్థితులు ఇదే విధంగా కొనసాగితే మాత్రం లక్ష్యం మేరకు చేప పిల్లలు వదలడం కష్ట సాధ్యమనేది స్పష్టమవుతోంది.

వచ్చే నెలలోనే చేప పిల్లల పంపిణీ

జిల్లాలో మత్స్య శాఖ పరిధిలో 10 ప్రాజెక్టులతో మొత్తం 92 సాగునీటి వనరులు, 600లకు పైగా గ్రామ పంచాయతీల చెరువులు ఉన్నాయి. ఈ ఏడాదిలో 94.68 లక్షల చేప పిల్లలను వదలాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ.87 లక్షల వరకు వెచ్చిస్తున్నారు. ప్రాజెక్టుల్లో కట్ల, రోగు, బ్రిగాల రకాల చేప పిల్లలను వదిలేందుకు జిల్లా మత్స్య శాఖ సిద్ధం చేసింది. ప్రస్తుతం చేప పిల్లల పెంపకానికి అనువుగా ప్రాజెక్టులు, చెరువుల్లో నీరు లేని కారణంగా సెప్టెంబర్ నెలలో చేప పిల్లలను వదిలే కార్యక్రమం చేపట్టాలని జిల్లా మత్స్య శాఖ నిర్ణయించింది. వచ్చే నెలలోగా భారీ వర్షాలు కురిసి చెరువులు, ప్రాజెక్టుల్లోకి సమృద్ధిగా నీరు చేరితే చేప పిల్లలను వదిలే కార్యక్రమం సజావుగా కొనసాగనుంది. ఆశించిన స్థాయిలో వర్షాలు కురియకపోతే మాత్రం ఈ ఏడాది చేపల పెంపకానికి పెద్ద కష్టం వచ్చినట్లే..

వెలవెలబోతున్న సాగునీటి వనరులు

జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షాలు కురిసాయి. ఓ మోస్తరు వర్షాలు కురియడంతో చెరువులు, కుంటల్లోకి నీరు రాలేదు. జూన్‌లో మురిపించిన వర్షాలు... జూలై, ఆగస్టు నెలల్లో మాత్రం మరిపించాయి. జూన్‌లో సరాసరి సాధారణ సరాసరి వర్షపాతం 108.3 ఎంఎం కాగా, 178.3 ఎంఎం మేరకు నమోదైంది. 65% ఎక్కువ వర్షపాతం నమోదైంది. కాగా, జూలై నెల సరాసరి వర్షపాతం 203.8 ఎంఎం ఉండగా, ఆ నెలలో కేవలం 97.5 ఎంఎం మేరకు వర్షపాతం నమోదైంది. ఆగస్టు నెల సాధారణ సరాసరి వర్షపాతం 170.1 ఎంఎం నమోదు కావాల్సి ఉండగా, ఈనెల 29వ తేదీ వరకు 126.4 ఎంఎం మేరకు వర్షపాతం నమోదైంది. జూలై నెలలో సాధారణ వర్షపాతం కంటే 52 శాతం, ఆగస్టు నెలలో ఇప్పటి వరకు 26 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది.

నర్సరీల్లో కూరగాయల నారు



చేవెళ్ల రూరల్: చేవెళ్ల మండంలో వాణిజ్య పంటలతో పాటు రైతులు కూరగాయల పంటలు పండిస్తారు. మరికొందరైతే కేవలం కూరగాయల పంటలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఖరీఫ్‌లో మండలంలో రైతులు సాధారణంగా పత్తి, కంది, మొక్కజొన్న పంటల తర్వాత తప్పని సరిగా టమాట, వంగ, మిర్చి, క్యాబేజి తదితర కూరగాయల పంటలపై ఆధారపడ్డారు. దీంతో టమాట సాగులో మండల ప్రసిద్ధిగాంచింది. అయితే టమాట పండించాడానికి ముందు భూమిని సిద్ధం చేశాక నాణ్యమైన టమాట విత్తనాలు కొనుగోలు చేసి వారి వారి చేలలోనే నారుమడికట్టి నారువేసి నారు మొలకెత్తాక తగిన సమయం చూసి విత్తుకుంటారు. అయితే ప్రస్తుతం దాదాపు రైతులు ఈ పద్ధతికి స్వస్తి చెబుతున్నారు. కారణం కొత్తగా వెలసిన కూరగాయల నారు అందించే నర్సరీలు వీటి ద్వారా రైతుల అవసరాలు తీర్చుకుంటున్నారు.

నర్సరీతో ఉపాధి.. రైతులకు ఊరట

హైదరాబాద్ నగరానికి చేవెళ్ల నియెజకవర్గం కూతవేటు దూరంలో ఉండటంతో చాలా మంది రైతులు కూరగాయల పంటలను సాగు చేసి నగరంలోని మార్కెట్‌కు తరలిస్తుంటారు. అయితే మండల కేంద్రాల్లో వెజిటెబుల్ నర్సరీని ఏర్పాటు చేసుకోని కూరగాయల నారును రైతులకు అందుబాటులో ఉంచుతున్నారు. వివిధ కారణాలతో నారును సకాలంలో సరైన పద్ధతిలో వేసుకోలేని రైతులకు తాము కోరుకున్న రకం నారు దొరుకుతుండడంతో మండల రైతులే కాకుండా వివిధ గ్రామాల రైతులు సైతం నర్సరీల్లోని నారును కొనుగోలు చేసి అనుకూల సమయంలో నాటుకుంటున్నారు.

నర్సరీల్లో నారు ఇలా..

ఇక్కడ ఏర్పాటు చేసిన నర్సరీల్లో మిరప, టమాట, క్యాబేజీ, కాలీఫ్లవర్, వంకాయ తదితర కూరగాయలతో పాటు రైతుల కోరిక మేరకు పూల మొక్కల నారును సైతం ఆర్డరుపై అందిస్తున్నారు. గ్రామంతో పాటు సమీప మండలాల్లో కూరగాయల సాగు ఉండడంతో ఇక్కడ నారు నర్సరీని ఏర్పాటు చేశారు. దీని ద్వారా పలువురు ఉపాధి పొందుతున్నారు. ఏడాది పొడువునా రైతులకు కావాల్సిన నారును అందుబాటులో ఉంచుతున్నారు.

సౌకర్యంగా ఉంది



మేము నారు వేసుకోవాలంటే మడి కట్టి విత్తనాలు విత్తుకోవాలి. వాతావరణం సహకరించక పోతే విత్తనాలు ఎరువులు, చేసిన కష్టంతో పాటు సమయం వృథా అవుతుంది. మేము వేసినా నారుకు తెగుళ్ల బెడద సైతం ఎక్కువ అందుకే నర్సరీ నారుపై ఆధార పడాల్సి వస్తోంది. కావాల్సిన సీడ్ విత్తనాల నారు అందిస్తున్నారు. దీంతో నాటే రోజే నారు తెచ్చుకోని నాట్లు వేసుకుంటున్నాం.

- జాఫర్, ఉప సర్పంచ్, మల్కాపూర్

భూసార పరీక్షలు చేసుకోవాలి

- రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి
- కాలనుగుణంగా వ్యవసాయ మెలకువలు పాటించాలి
- వ్యవసాయ శాస్త్రవేత్తల వెల్లడి..



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సామల భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి

వికారాబాద్ అర్బన్: రైతులు తప్పని సరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు విద్యాశేఖర్, శ్రీకృష్ణ, సుధీర్‌లు తెలిపారు. రైతులకు వ్యవసాయంపై సూచనలు అందజేసేందుకు మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనంలో సంకల్పంతో సిద్ధి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎప్పటి కప్పుడు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలతో వ్యవసాయం చేయాలన్నారు. కాలానుగుణంగా అనేక రకాల చీడపీడలతో పంటలు పాడయ్యే ప్రమాదం ఉందని, వీటి నివారణకు అవసరమైన క్రిమి సంహారక మందును వ్యవసాయాధికారుల సూచనల మేరకు పిచికారి చేయాలని వారు సూచించారు. మనం పిచికారి చేసే క్రిమి సంహారక మందు సైతం కాలను గుణంగా ఏ సమయంలో వాడాలో తెలుసుకోవాలని అన్నారు. వర్షం పడిన వెంటనే ఎట్టి పరిస్థితిలోనూ క్రిమి సంహారక మందులు పిచికారి చేయకూడదని, అదే విధంగా పిచికారి చేసిన వెంటనే వర్షం పడితే మనం పిచికారి చేసిన మందుకు ప్రయోజనం ఉండదన్నారు. మంచు పడే సమయంలో కూడా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటలోపు క్రిమిసంహారక మందును పంటపై పిచికారి చేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఎంపీపీ భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి మాట్లా డుతూ, దేశానికి అన్నం పెట్టేది రైతు అని, అలాంటి రైతులు నష్టాలు ఎదురై ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు ప్రకృతి వైపరీత్యాలతో, మరోవైపు దళారుల చేతిలో రైతులు నిత్యం నష్టపోతున్నారని వాపోయారు. రైతులు తప్పని సరిగా భూసార పరీక్షలు చే యించుకుని, తమ పొలానికి సరిపోయే పంటలను వేసుకోవాలని ఆమె సూచించారు. ఏ కాలంలో ఏ పంటలను వేయాలో అధికారులను అడిగి తెలుసు కోవాలన్నారు. వర్షాలు కురియక ఇప్పటికే రైతులు మొక్కజొన్న పంటను నష్టపోయా రన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత రైతులు అడవి పందులతో ఇబ్బందులు పడుతు న్నారని ఆమె చెప్పారు. అడవి పందులను రైతులు చంపితే వారికి జరిమానాలు విధిస్తు న్నారని, అవే పందులు పంట నష్టం చేస్తే మాత్రం రైతులకు ఎలాంటి పరిహారం అందజేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాంచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, ఏడీఏలు దివ్యజ్యోతి, విన్సెంట్ వినయ్‌కుమార్, ఏవో ప్రసన్నలక్ష్మి, జిల్లాలోని ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: సి
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: బి
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: ఎ
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: డి
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: డి
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: ఎ
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: బి
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: సి
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: ఎ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: సి
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: డి
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: డి
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: బి
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: డి
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ఢాల్ సి) చిలక డి) థార్
సమాధానం: డి
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: సి
వివరణ: ఎల్లోరా మినహా మిగిలినవన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: బి
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. ఆయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: ఎ
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: డి
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: బి
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: ఎ
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: సి
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: డి
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: ఎ
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

